News Daily

ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com

Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :219 | ఖమ్మం | శుక్రవారం సెప్టెంబర్ 19, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# భారత్‌లో కోటీశ్వరుల జోరు..
# నాలుగేళ్లలో రెట్టింపైన సంపన్నులు

- దేశంలో భారీగా పెరిగిన మిలియనీర్ కుటుంబాల సంఖ్య
- గత నాలుగేళ్లలో ఏకంగా 90 శాతం వృద్ధి నమోదు
- సంపన్నుల రాజధానిగా మరోసారి నిలిచిన ముంబై
- వేగంగా ఎదుగుతున్న నగరాల జాబితాలో హైదరాబాద్
- నత్తనడకన బిలియనీర్ల సంఖ్య పెరుగుదల
- స్టాక్ మార్కెట్, రియల్ ఎస్టేట్‌లోనే సంపన్నుల పెట్టుబడులు

మన దేశం కొత్త కోటీశ్వరులను సృష్టించే ఫ్యాక్టరీగా మారుతోంది. గత కొన్నేళ్లుగా దేశంలో సంపన్నుల సంఖ్య అనూహ్యంగా పెరుగుతోందని 'మెర్సిడెస్ బెంజ్ హురూన్ ఇండియా వెల్త్ రిపోర్టు- 2025' స్పష్టం చేసింది. ఈ నివేదిక ప్రకారం, గత నాలుగేళ్లలో మిలియనీర్ (సుమారు రూ. 8.5 కోట్లకు పైగా ఆస్తిపరులు) కుటుంబాల సంఖ్య ఏకంగా 90 శాతం పెరిగింది.2021లో దేశవ్యాప్తంగా 4.58 లక్షల మిలియనీర్ కుటుంబాలు ఉండగా, ఇప్పుడా సంఖ్య 8.71 లక్షలకు చేరింది. దేశంలోని మొత్తం

వివరాలు 2లో..

## కుండపోత వర్షాలతో హైదరాబాద్
# అతలాకుతలం
### రోడ్లపైకి వరదతో స్తంభిస్తున్న ట్రాఫిక్
### నీట మునుగుతున్న పలు కాలనీలు
### వారంలో నలుగురు మృత్యువాత

సమయం... గురువారం సాయంత్రం 4.30 గంటలు. ఉద్యోగులంతా కార్యాలయాల నుంచి ఇళ్లకు బయలుదేరే వేళ. ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమైంది. గంటసేపు ఆగకుండా కుండపోత వర్షం కురిసింది. రోడ్లన్నీ కాలువల్లా మారాయి. వరద కారణంగా వాహనాలు ఎక్కడివక్కడ ఆగిపోయాయి. మొత్తంగా రాత్రి 9.30 గంటల వరకు పలు ప్రాంతాల్లో రోడ్లపై ట్రాఫిక్ స్తంభించింది. ఇటీవల మహా నగరంలో ఆకస్మికంగా మేఘాలు గర్జిస్తున్నాయి. కుండపోత వానలు ఎక్కువయ్యాయి. రహదారులు కాలువలుగా, కాలనీలు తటాకాలుగా మారుతున్నాయి. లోతట్టులో ఉన్న ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు అల్లాడుతున్నారు. గత ఆదివారం ముగ్గురు వ్యక్తులు నాలాల్లో కొట్టుకుపోయారు. ఎవరైనా గల్లంతైతే 24 గంటల

వివరాలు 2లో..





## ఆ వదంతులు నమ్మొద్దు.. ఏదైనా ఉంటే నేనే చెబుతా

- రాజీనామా వార్తలను ఖండించిన కోమటిరెడ్డి..
- పార్టీ మారుతున్నారనే ప్రచారంపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందన
- ప్రచారాన్ని ఖండించిన రాజగోపాల్ రెడ్డి
- మంత్రి పదవి రానందుకు అసంతృప్తి అనడం అవాస్తవమని వ్యాఖ్య
- కొందరు కావాలనే సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని మండిపాటు

తాను పార్టీ మారుతున్నట్లు, కొత్త రాజకీయ పార్టీ పెట్టబోతున్నట్లు గత కొంతకాలం గా జరుగుతున్న ప్రచారంపై మునుగోడు ఎమ్మెల్యే, కాం గ్రెస్ నేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందించారు. ఈ ఊహాగానాలన్నింటినీ ఆయన తీవ్రంగా ఖండించారు. అవన్నీ అవాస్తవాలని, ప్రజలు ఎవరూ నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. గురువారం మీడియాతో మాట్లాడిన ఆయన, తనపై సోషల్ మీడియాలో కొందరు పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.ప్రభుత్వంలో మంత్రి పదవి దక్కనందుకే తాను

వివరాలు 2లో..

## రేవంత్ రెడ్డితో బ్రిటన్
# హైకమిషనర్ భేటీ..
### తెలంగాణ విద్యార్థులకు యూకే స్కాలర్‌షిప్స్‌కు అంగీకారం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భారత బ్రిటీష్ హైకమిషనర్ లిండీ కామెరాన్ భేటీ
- తెలంగాణ విద్యార్థులకు చెవెనింగ్ స్కాలర్‌షిప్స్‌కు బ్రిటన్ అంగీకారం
- రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లకు శిక్షణ ఇచ్చేందుకు సుముఖత
- మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి ఆహ్వానం
- వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరిన ముఖ్యమంత్రి
- ముఖ్యమంత్రి ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన బ్రిటీష్ హైకమిషనర్



తెలంగాణ విద్యార్థులకు ఉన్నత విద్యను మరింత చేరువ చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఒక ముఖ్యమైన ముందడుగు వేసింది. యూకే ప్రభుత్వం అందించే 'చెవెనింగ్ స్కాల ర్‌షిప్స్'ను రాష్ట్రంలోని ప్రతిభావంతులైన విద్యార్థులకు అందజేయడానికి బ్రిటన్ అంగీకరించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జరిగిన సమావేశంలో భారత బ్రిటీష్ హైకమిషనర్ లిండీ కామెరాన్ ఈ హామీ ఇచ్చారు. గురువారం జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. కో-ఫండింగ్ ప్రాతిపదికన ఈ స్కాలర్‌షిప్స్‌లను అందించడానికి ఆమె సుముఖత వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో విద్య, అభివృద్ధి, పెట్టుబడులకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలో ప్రభుత్వం తీసుకురానున్న నూతన విద్యా విధానం ముసాయిదాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్రిటీష్ హైకమిషనర్‌కు వివరించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్ల నైపుణ్యాలను మెరుగుపరిచడానికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కోరారు. దీనికి లిండీ కామెరాన్ సానుకూలంగా

వివరాలు 2లో..

## శాసన మండలి నుంచి
# వైసీపీ వాకౌట్

- మంత్రుల సమాధానాలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయన్న బొత్స
- మంత్రి ఆనం తీరుపై తీవ్ర అసంతృప్తి
- మంత్రి పదవికి ఆనం రాజీనామా చేయాలని డిమాండ్

అమరావతి, సెప్టెంబర్ 18: శాసన మండలిలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా సభ నుంచి వైసీపీ వాకౌట్ చేసింది. తిరుపతి, సింహాచలం దుర్ఘటనల పై



వివరాలు 2లో..

## ఆధారాలతో 'ఓట్ల దొంగతనం' గుట్టురట్టు

- బీజేపీ, ఎన్నికల సంఘంపై రాహుల్ 'ఓట్ల దొంగతనం' ఆరోపణలు
- ఢిల్లీలో ఆధారాలతో మీడియా ముందుకు వచ్చిన ప్రతిపక్ష నేత
- కర్ణాటకలోని అలంద్‌లో 6 వేలకు పైగా ఓట్ల తొలగింపు యత్నం
- ఓట్ల దొంగలకు సీఈసీ రక్షణగా నిలుస్తున్నారని తీవ్ర విమర్శ
- ఇది ఆరంభం మాత్రమే, త్వరలో 'హైడ్రోజన్ బాంబ్' పేలుస్తానని వెల్లడి




దేశంలో వ్యవస్థీకృతంగా 'ఓట్ల దొంగతనం' జరుగుతోందని, ఈ కుట్రకు పాల్పడుతున్న వారిని సాక్షాత్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ కాపాడుతున్నారని లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. ఢిల్లీలో కాసేపటి క్రితం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా నుంచి పేర్లను ఎలా తొలగిస్తున్నారో ఆధారాలతో వివరించారు. కర్ణాటకలోని అలంద్ నియోజకవర్గంలో జరిగిన ఘటనను ఆయన ఉదాహరణగా చూపించారు. అక్కడ ఏకంగా 6,018 ఓట్లను అక్రమంగా తొలగించేందుకు ప్రయత్నం జరిగిందని రాహుల్ ఆరోపించారు. "ఇది అనుకోకుండా బయటపడిన

వివరాలు 2లో..

## ముందు మీ ఇల్లు చక్కదిద్దుకోండి..
### కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి హితవు



- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సత్తా చూపాలని బీఆర్ఎస్‌కు సవాల్
- పదేళ్లలో పేదలకు ఇళ్లు కట్టడంలో బీఆర్ఎస్ విఫలమైందని ఆరోపణ
- కాళేశ్వరం లాంటి ప్రాజెక్టుల కమీషన్లకే పరిమితమయ్యారని విమర్శ

వివరాలు 2లో..

## ట్రంప్ శాంతంతో భారీగా తగ్గబోతున్న సుంకాలు



రష్యా చమురు కొంటున్నా ఎనే కారణంతో భారత్ పై గత కొంతకాలంగా సుంకాల మోత మోగిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శాంతించారు. భారత్ తో వాణిజ్య చర్చలు ప్రారంభించిన తర్వాత వేగంగా మారుతున్న పరిణామాల్లో భాగంగా సుంకాల తగ్గింపు, రద్దుకు తాజా ప్రతిపాదనలు చేశారు. దీంతో భారత్ కు భారీ ఊరట లభించడం

వివరాలు 2లో..

## రష్యాను వణికించిన భారీ భూకంపం.. సునామీ హెచ్చరిక




- రష్యా తూర్పు ప్రాంతంలోని కమ్చట్కాలో భారీ భూకంపం
- రిక్టర్ స్కేలుపై 7.8గా నమోదైన తీవ్రత
- తీర ప్రాంతాలకు సునామీ హెచ్చరిక జారీ చేసిన అధికారులు
- భూమికి 10 కిలోమీటర్ల లోతులోనే భూకంప కేంద్రం
- ప్రస్తుతానికి ఎలాంటి నష్టం జరగలేదని గవర్నర్ వెల్లడి

రష్యా తూర్పు తీరంలోని కమ్చట్కా ద్వీపకల్పాన్ని శుక్రవారం తెల్లవారుజామున భారీ భూకంపం వణికించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 7.8గా నమోదవడంతో అధికారులు వెంటనే తీర ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.ఈ భూకంప కేంద్రం కమ్చట్కా రాజధాని పెట్రోపావ్లోవ్స్క్-కమ్చట్స్కీ నగరానికి తూర్పున 128

వివరాలు 2లో..

## హైదరాబాద్ వరకు పాకిన శశికళ కేసు...
# బినామీ ఆస్తులపై ఈడీ నిఘా

- శశికళ బినామీ జీఆర్‌కే రెడ్డిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులు
- హైదరాబాద్, చెన్నై నగరాల్లో ఏకకాలంలో విస్తృత సోదాలు
- రూ.200 కోట్ల కెనరా బ్యాంక్ మోసం కేసులో తనిఖీలు
- మార్గ్ గ్రూపు అధినేత ఇళ్లు, కార్యాలయాలే లక్ష్యంగా ఈడీ రైడ్స్
- బ్యాంకు రుణాలను రియల్ ఎస్టేట్‌కు మళ్లించారనే ఆరోపణలు

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత సన్నిహితురాలైన వీకే శశికళకు సంబంధించిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచింది. కెనరా బ్యాంకును రూ.200 కోట్ల మేర మోసం చేశారన్న



వివరాలు 2లో..

## ట్రంప్ శాంతంతో భారీగా తగ్గబోతున్న సుంకాలు

మొదటి పేజీ తరువాయి

ఖాయంగా కనిపిస్తోంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ ముఖ్య ఆర్థిక సలహాదారు అనంత నాగేశ్వరన్ కీలక విషయాలు వెల్లడించారు. భారత వస్తువుల పై విధించిన జరిమానా సుంకాలను అమెరికా త్వరలో ఉపసంహరించు కుంటుందని, రాబోయే వారాల్లో ప్రతీకార సుంకాలను కూడా సడలిస్తుందని కేంద్ర ముఖ్య ఆర్థిక సలహాదారు వి. అనంత నాగేశ్వరన్ తెలిపారు. దీంతో అధిక సుంకాల వల్ల దెబ్బతిన్న ఎగుమతిదారులకు ఉపశమనం లభిస్తుందని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. ఆగస్టులో అమెరికా విధించిన 25 శాతం జరిమానా సుంకాన్ని నవంబర్ చివరి నాటికి ఉపసంహరించు కోవచ్చని తెలిపారు. నవంబర్ 30 తర్వాత జరిమానా సుంకాలు ఉండవని తాను అంచనా వేస్తున్నట్లు ఆయన తెలిపారు. జరిమానా సుంకం, ప్రతీకార సుంకం పై రాబోయే రెండు నెలల్లో ఒక పరిష్కారం లభిస్తుందని నమ్ముతున్నట్లు నాగేశ్వరన్ తెలిపారు. ప్రస్తుతం 25 శాతంగా ఉన్న ప్రతీకార సుంకాన్ని 10-15 శాతానికి తగ్గించవచ్చని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఇలా మొత్తం సుంకాల వివాదం రాబోయే 8-10 వారాల్లో పరిష్కారమవుతుందని పేర్కొన్నారు. అయితే ఇది తన వ్యక్తిగత అంచనా అని, అధికారిక హామీ ఆధారంగా కాదన్నారు. భారతదేశ ప్రధాన వాణిజ్య సంధానకర్త, వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్, దక్షిణ, మధ్య ఆసియాకు అమెరికా వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్‌ను దిల్లీలో కలిసిన నేపథ్యంలో ఈ ప్రకటన రావడం విశేషం.

ట్రంప్ విధించిన రెట్టింపు పన్నుల వల్ల కొన్ని భారతీయ ఉత్పత్తులు 50 శాతం వరకు సుంకాలను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇది వస్త్రాలు, ఇంజనీరింగ్ వస్తువులు, కొన్ని ఆహార ఉత్పత్తులు వంటి శ్రమతో కూడిన రంగాలలో ఎగుమతి దారులకు మార్జిన్‌లను తగ్గించింది. ఇప్పుడు ట్రంప్ పాక్షికంగా అయినా వెనక్కి తగ్గడం వల్ల ఖర్చు ఒత్తిళ్లు తగ్గుతాయని అంచనా వేస్తున్నారు. అలాగే భారత్ చర్చల పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నప్పటికీ, అమెరికా దేశీయ రాజకీయ లెక్కలు కూడా ఫలితంలో కీలకంగా మారాయని అధికారులు అంగీకరిస్తున్నారు.

### రేవంత్ రెడ్డితో బ్రిటన్ హైకమిషనర్ భేటీ..

- మొదటి పేజి తరువాయి

స్పందించారు.అనంతరం, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. ముఖ్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్టులో బ్రిటీష్ కంపెనీలు భాగస్వాములు కావాలని ఆయన ఆహ్వానించారు. దీంతోపాటు గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ (జీసీసీ), ఫార్మా, నాలెడ్జ్, అకాడమీ వంటి కీలక రంగాల్లో పెట్టుబడులు పెట్టేడానికి ముందుకు రావాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రతిపాదనలన్నింటికి బ్రిటీష్ హైకమిషనర్ లిండీ కామెరాన్ సానుకూలంగా స్పందించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశంతో తెలంగాణ-బ్రిటన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడతాయని భావిస్తున్నారు.

## కుండపోత వర్షాలతో హైదరాబాద్ అతలాకుతలం

- మొదటి పేజి తరువాయి

తర్వాత మృతి చెందినట్లుగా అధికారికంగా ధ్రువీకరిస్తున్నారు. బుధవారం రాత్రి వరదలో చిక్కుకొని బల్కంపేట ప్రాంతంలో యువకుడు మృత్యువాత పడ్డారు.

**ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ సమీపంలో వరద ప్రవాహం**

బుధవారం నుంచి గురువారం ఉదయం వరకు 24 గంటల వ్యవధిలో ముషీరాబాద్‌లో 18.4 సెం.మీ. వర్షం కురిసింది. దాని పరిధిలోని తొమ్మిది ప్రాంతాల్లో 13.5 సెం.మీ.పైగా వర్షపాతం నమోదైంది. మారేడుపల్లిలో 13.4, శేరిలింగంపల్లిలో 13, సికింద్రాబాద్‌లో 12.8, హిమాయత్‌నగర్‌లో 12.8, ఖైరతాబాద్‌లో 12.5 సెం.మీ. వర్షం కురిసింది. గురువారం సాయంత్రం నాలుగున్నర నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు బహదూర్‌పురలో 8.4 సెం.మీ నమోదైంది. చార్మినార్, నాంపల్లి, కాప్రా, బండ్లగూడలలో 6.8 నుంచి 6 సెం.మీ. మధ్య... ఖైరతాబాద్, ఆసిఫ్‌నగర్, అల్వాల్, ముషీరాబాద్‌లలో 5.5 నుంచి 5 సెం.మీ. మధ్య వర్షం కురిసింది. నగరంలో వర్షం పడితే రహదారులన్నీ మునిగి ఇంటికి చేరడానికి వాహనదారులు సతమతమవుతున్నారు. రెస్క్యూ బృందాలు ఎంత శ్రమించినా కనీసం ఐదారు గంటల సమయం పడుతోంది. గచ్చిబౌలి, హైటెక్‌సిటీ, కూకట్‌పల్లి, మాదాపూర్, మియాపూర్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, ఖైరతాబాద్, లక్డీకాపూల్, చాదర్‌ఘాట్, బహదూర్‌పుర, మెహిదీపట్నం, దిల్‌సుఖ్‌నగర్, కోఠి తదితర ప్రాంతాల్లో రోడ్లన్నీ వాహనాలతో నిండిపోతున్నాయి. మెట్రో రైళ్లు కిటకిటలాడుతున్నాయి.

**ముంపులోనే పలు కాలనీలు**

ముషీరాబాద్ ప్రాంతంలోని పలు కాలనీలు రెండు రోజులుగా ముంపులోనే ఉన్నాయి. గాంధీనగర్, అశోక్‌నగర్, హిమాయత్‌నగర్‌లోనూ కొన్ని అపార్టుమెంట్ల సెల్లార్లు మునిగాయి. పాతబస్తీలో పలు ప్రాంతాలు, ఖైరతాబాద్ బస్తీలు, అమీర్‌పేట, బల్కంపేటల్లో కొన్ని కాలనీలూ నీటిలోనే ఉన్నాయి. సికింద్రాబాద్, కంటోన్మెంట్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల్లోని పలుచోట్ల ఇవే వెతలు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కృష్ణానగర్‌లో రహదారులపై రెండు మీటర్ల లోతున ప్రవాహం ఉంది. అనేకచోట్ల ఇళ్లముందు నిలిపి ఉంచిన పదుల సంఖ్యలో బైక్‌లు నాలాల్లో కొట్టుకుపోయాయి. ఈ దుస్థితికి కారణం తక్కువ సమయంలో ఎక్కువ వర్షం కురవడం ఒకటైతే... నాలాల నిర్వహణ సక్రమంగా లేకపోవడం మరో కారణమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. నివాసాల్లో వరద ఇంకే ఏర్పాట్లు ఎక్కడా లేవు. ఇళ్లపై కురిసిన వర్షమంతా రోడ్లపైకే వస్తోంది. మొత్తం కలిసి ఏరులై ప్రవహిస్తోంది. మరోవైపు అవసరాలకు సరిపడా వరద కాలువల నిర్మాణం జరగలేదు. ఉన్నవాటిలో పూడిక తీయకపోవడం, ఆక్రమణలు పెరిగిపోవడంతో కుంచించుకుపోయాయి. వరద వచ్చినప్పుడు తీవ్రత తగ్గించడానికి ఏర్పాటు చేసిన భూగర్భ ట్యాంకులు సైతం నామమాత్రంగా మారాయి.

**నేడు, రేపు ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు..**

ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావాలతో రాష్ట్రంలో విస్తృతంగా వర్షాలు కురుస్తున్నాయని శాస్త్రవేత్తలు తెలిపారు. గురువారం హైదరాబాద్ మహానగరంలో గరిష్ఠంగా 8.4 సెం.మీ., కనిష్ఠంగా 5 సెం.మీ. వర్షపాతం నమోదైంది. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం బోడకొండలో 7.7 సెం.మీ. వర్షపాతం నమోదైంది. మేడ్చల్ మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురిశాయి. శుక్ర, శనివారాల్లో కూడా పలు జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ సూచించింది.

**వరద నీటిలో యువకుడి దుర్మరణం**

నగరంలో బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షంతో ముషీరాబాద్ సమీపంలోని భోలక్‌పూర్‌కు చెందిన మహ్మద్ షర్ఫుద్దీన్(27) వరద నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయాడు. ఎస్సార్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి తెలిపిన ప్రకారం... షర్ఫుద్దీన్ కూకట్‌పల్లిలో పనిచేస్తున్నారు. తన బైక్‌పై రాత్రి 9.30 గంటలకు ఇంటికి బయలుదేరగా మార్గంమధ్యలోని బల్కంపేట అండర్ బ్రిడ్జి కింద నిలిచిన వరదలో రాత్రి 11.30 గంటలకు చిక్కుకున్నారు. నీటిలో మొరాయించిన వాహనాన్ని బయటకు తీసేందుకు ప్రయత్నిస్తుండగా నాలుగు వైపుల నుంచి వరద పోటెత్తి బయటకు రావడం కష్టమైంది. స్థానికులు, ఎస్సార్‌నగర్ పోలీసులు, హైడ్రా సిబ్బంది ఎంత ప్రయత్నించినా షర్ఫుద్దీన్‌ను కాపాడలేకపోయారు.

# హైదరాబాద్ వరకు పాకిన శశికళ కేసు... బినామీ ఆస్తులపై ఈడీ నిఘా

- మొదటి పేజి తరువాయి

ఆరోపణలపై నమోదైన మనీలాండరింగ్ కేసులో భాగంగా, శశికళకు బినామీగా ఆరోపణలు ఎదుర్కొంటున్న మార్గ్ గ్రూపు అధినేత జి. రామకృష్ణారెడ్డి (జీఆర్‌కే రెడ్డి) లక్ష్యంగా ఈడీ అధికారులు గురువారం మెరుపు దాడులు నిర్వహించారు. హైదరాబాద్, చెన్నై నగరాల్లోని ఆయన ఇళ్లు, కార్యాలయాల్లో ఏకకాలంలో సోదాలు చేపట్టారు. హైదరాబాద్‌లోని శామీర్‌పేట, పంజాగుట్ట ప్రాంతాల్లో ఉన్న జీఆర్‌కే రెడ్డి నివాసాలు, ఆఫీసుల్లో ఈడీ బృందాలు క్షుణ్ణంగా తనిఖీలు చేశాయి. అదే సమయంలో చెన్నైలోని సైదాపేట, తిరువాన్మియూరు, కోడంబాక్కం సహా మొత్తం ఆరు ప్రాంతాల్లో సోదాలు జరిగాయి. ఈ తనిఖీల సందర్భంగా బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన కీలక పత్రాలు, జీఆర్‌కే రెడ్డి, ఆయన కంపెనీల పేర్ల మీద ఉన్న ఆస్తుల రికార్డులను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

సీబీఐ 2022లో నమోదు చేసిన ఈ కేసు ఆధారంగా ఈడీ మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేస్తోంది. శశికళ బ్యాంకు నుంచి రుణాలు పొంది, ఆ నిధులను జీఆర్‌కే రెడ్డికి చెందిన సంస్థలకు మళ్లించారని, ఆ డబ్బుతో ఆయన రియల్ ఎస్టేట్ రంగంలో భారీగా పెట్టుబడులు పెట్టారని బలమైన ఆరోపణలు ఉన్నాయి. గతంలో జయలలిత అధికారంలో ఉన్నప్పుడు ఆమె తరఫున హైదరాబాద్‌లో ఆస్తులు కొనుగోలు చేశారని, ఆమె మరణానంతరం శశికళకు బినామీగా వ్యవహరిస్తున్నారనే సమాచారంతోనే ఈడీ ఈ దాడులు చేపట్టినట్లు తెలుస్తోంది. మిడ్‌వెస్ట్ గోల్డ్, మెడ్‌ప్లస్ వంటి సంస్థల్లో జీఆర్‌కే రెడ్డికి ఉన్న రూ. 2,800 కోట్ల విలువైన షేర్ల వివరాలను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు.

## ముందు మీ ఇల్లు చక్కదిద్దుకోండి..

:బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముందు తన ఇంటిని, పార్టీని చక్కదిద్దుకోవాలని హితవు పలికిన ఆయన, రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ సత్తా ఏమిటో చూపించాలని సవాల్ విసిరారు. "నీకు విజన్ ఉందా? మీ నాన్నకు ఉందా? అన్నది తెలుసుకో. మూడున్నరేళ్ల తర్వాత జరిగే ఎన్నికల నాటికి నువ్వు అమెరికాలో ఉంటావో, ఇండియాలో ఉంటావో కూడా ప్రజలకు సందేహంగా ఉంది" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. గురువారం వరంగల్ క్రాస్ రోడ్‌లో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన సుమారు 80 కుటుంబాలకు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని విమర్శించారు. "ప్రతి సంవత్సరం లక్ష ఇళ్లు కట్టినా, పదేళ్లలో పది లక్షల పేద కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేరేది. కానీ గత ప్రభుత్వం కాళేశ్వరం వంటి ప్రాజెక్టుల కమీషన్లపైనే దృష్టి పెట్టింది తప్ప పేదల గృహ నిర్మాణాన్ని పట్టించుకోలేదు" అని ఆయన ఆరోపించారు. పాము కోరల్లో విషం ఉన్నట్టు, బీఆర్ఎస్ నేతలు ఒళ్లంతా విషం నింపుకుని తిరుగుతున్నారని
తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు ఇప్పటికే బీఆర్ఎస్‌ను తిరస్కరించారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ తగిన బుద్ధి చెబుతారని పొంగులేటి జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు వేగంగా అమలవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీపీసీసీ నాయకులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## ఆ వదంతులు నమ్మొద్దు.. ఏదైనా ఉంటే నేనే చెబుతా

- మొదటి పేజి తరువాయి

అసంతృప్తితో ఉన్నానని, సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా పనిచేస్తున్నానని జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. "కొంతమంది గిట్టని వ్యక్తులు నా ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే ఇలాంటి కట్టుకథలు ప్రచారం చేస్తున్నారు. నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తున్నట్లు, పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నాను" అని ఆయన తెలిపారు. తమది

కాంగ్రెస్ కుటుంబమని, రెండుసార్లు పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచానని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ అంటే తనకు ఎంతో అభిమానమని, వారి నాయకత్వంపై పూర్తి విశ్వాసం ఉందని పునరుద్ఘాటించారు. ఇలాంటి నిరాధారమైన ప్రచారాలను నమ్మి గందరగోళానికి గురికావొద్దని తెలంగాణ ప్రజలను కోరారు.

# శాసన మండలి నుంచి వైసీపీ వాకౌట్

మొదటి పేజీ తరువాయి

అడిగిన ప్రశ్నలకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి బాధ్యతారాహిత్యంగా మాట్లాడారంటూ వైసీపీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీశారని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మీడియా పాయింట్ వద్ద శాసన మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల సమస్యల పై కనీసం బాధ్యత లేదు దేవాదాయ శాఖ మంత్రికి అని బొత్స సత్యనారాయణ విమర్శించారు. ఆనం రామనారాయణ రెడ్డి నిస్సిగ్గుగా సమాధానాలు చెబుతున్నారు. 50 ఏళ్లకే పెన్షన్ గురించి అడిగితే సమాధానం లేదు. ప్రజలకు మంచి జరిగేందుకు పోరాటం చేయడం మా బాధ్యత, కల్తీ మద్యం పై ఎలాంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నిస్తే సమాధానం ఇవ్వడం లేదు. మద్యం ఏరులైపారుతున్నా కనీసం ప్రభుత్వంలో చలనం లేదు. తిరుపతి, సింహాచలం ఘటనలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని పేర్కొన్నారు. ఈ ఘటనలకు ఎవరు బాధ్యత వహిస్తారని అడిగితే మంత్రి డొంక తిరుగుడు సమాధానం ఇస్తున్నారు. జగన్ పరామర్శకు వెళ్లడాన్ని విమర్శిస్తున్నారు. మేం ఎంతో హుందాగా ప్రశ్నలు అడిగాం కానీ మంత్రి వ్యంగ్యంగా మాట్లాడుతున్నారు అని మాజీ మంత్రి బొత్స తెలిపారు. అయితే, తిరుపతి, సింహాచలం ఘటనలతో కూటమి ప్రభుత్వానికి, మంత్రికి సంబంధం లేదా అని ఎమ్మెల్సీ సత్యనారాయణ ప్రశ్నించారు. ఈ ప్రభుత్వానికి ప్రజలు, దేవుడు
అంటే లెక్కలేదు అని సెటైర్లు వేశారు. ఎంత సేపూ కుర్చీ కోసమే ఆరాటం తప్పా, ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇక, కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బ తీస్తున్నారు. అందుకే ఈ ప్రభుత్వ వైఖరికి నిరసనగా సభను వాకౌట్ చేశాం. రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలనే అంశాలనే మేం తీసుకుంటున్నాం.. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న మంత్రి రాజీనామా చేయాలి అని బొత్స డిమాండ్ చేశారు.

## రష్యాను వణికించిన భారీ భూకంపం.. సునామీ హెచ్చరిక

- మొదటి పేజి తరువాయి

కిలోమీటర్ల దూరంలో, సముద్ర గర్భంలో కేవలం 10 కిలోమీటర్ల లోతున ఉన్నట్లు అమెరికా జియోలాజికల్ సర్వే (యూఎస్జీఎస్) వెల్లడించింది. భూకంప తీవ్రతకు ఇళ్లలోని ఫర్నిచర్, ఇతర వస్తువులు తీవ్రంగా కంపించాయి. వీధుల్లో ఆపి ఉంచిన కార్లు సైతం అటూ ఇటూ ఊగిపోయాయి. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే, రష్యాకు చెందిన భూభౌతిక సేవల విభాగం మాత్రం భూకంప తీవ్రత 7.4గా నమోదైందని, దీని తర్వాత ఐదుసార్లు భూమి స్వల్పంగా కంపించిందని పేర్కొంది. అమెరికా పసిఫిక్ సునామీ హెచ్చరికల కేంద్రం తీర ప్రాంతాలపై ప్రమాదకరమైన అలలు విరుచుకుపడే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ ఘటనపై కమ్చట్కా గవర్నర్ వ్లాదిమిర్ సోలోడోవ్ టెలిగ్రామ్ ద్వారా స్పందించారు. "ప్రస్తుతానికి ఎలాంటి ఆస్తి లేదా ప్రాణ నష్టం జరిగినట్లు సమాచారం లేదు. ప్రజలందరూ ప్రశాంతంగా ఉండాలి. ద్వీపకల్పంలోని తూర్పు తీరానికి సునామీ హెచ్చరిక జారీ చేశాం. ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం" అని ఆయన తెలిపారు. పసిఫిక్ మహాసముద్రం చుట్టూ ఉండే "రింగ్ ఆఫ్ ఫైర్" అనే అత్యంత క్రియాశీలక టెక్టోనిక్ బెల్ట్ పై ఈ ప్రాంతం ఉండటం వల్లే ఇక్కడ తరచూ భూకంపాలు సంభవిస్తుంటాయి. గత జులైలో కూడా ఇక్కడ 8.8 తీవ్రతతో భూకంపం రాగా, దానివల్ల ఏర్పడిన సునామీ ఓ గ్రామాన్ని సముద్రంలోకి లాక్కెళ్లిన విషయం తెలిసిందే.

## ఆధారాలతో 'ఓట్ల దొంగతనం' గుట్టురట్టు

మొదటి పేజీ తరువాయి

ఒక ఉదంతం మాత్రమే. అలంద్‌లో మొత్తం ఎన్ని ఓట్లు తొలగించారో మాకు తెలియదు. కానీ 6,018 ఓట్ల తొలగింపు వ్యవహారం మాత్రం పట్టుబడింది" అని ఆయన తెలిపారు. ఈ కుట్ర ఎలా బయటపడిందో వివరిస్తూ "ఒక బూత్ లెవెల్ అధికారి తన బంధువు పేరు ఓటర్ల జాబితాలో కనిపించకపోవడంతో ఆరా తీశారు. ఆమె బంధువు ఓటును ఒక పొరుగు వ్యక్తి దరఖాస్తు ద్వారా తొలగించినట్లు రికార్డుల్లో ఉంది. ఆ పొరుగు వ్యక్తిని అడగ్గా, తనకేమీ తెలియదని, తాను ఏ దరఖాస్తు చేయలేదని చెప్పారు. అంటే, ఓటు తొలగించిన వ్యక్తికి తెలియదు, ఓటు పోగొట్టుకున్న వ్యక్తికీ తెలియదు. మధ్యలో మరేదో శక్తి ఈ ప్రక్రియను హైజాక్ చేసి ఓట్లను తొలగించింది" అని రాహుల్ వివరించారు. ఈ సందర్భంగా బీజేపీ, ఎన్నికల సంఘంపై రాహుల్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "నేను ఈ మాటను తేలిగ్గా అనడం లేదు. లోక్‌సభ ప్రతిపక్ష నేతగా చెబుతున్నాను. భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ ఓట్ల దొంగలకు రక్షణ కల్పిస్తున్నారు. ఇది పచ్చి నిజం, ఇందులో ఎలాంటి గందరగోళం లేదు" అని ఆయన తీవ్రంగా ఆరోపించారు.

గతంలో తాను చెప్పినట్లుగా త్వరలోనే 'హైడ్రోజన్ బాంబ్' లాంటి బలమైన సాక్ష్యాలను బయటపెడతానని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఈరోజు చూపించింది కేవలం దాని ట్రైలర్ మాత్రమేనని, అసలు విషయం ముందుందని ఆయన పేర్కొన్నారు.

## భారత్‌లో కోటీశ్వరుల జోరు.. నాలుగేళ్లలో రెట్టింపైన సంపన్నులు

- మొదటి పేజి తరువాయి

కుటుంబాల్లో వీరి వాటా 0.17 శాతం నుంచి 0.31 శాతానికి ఎగబాకినట్లు నివేదిక వెల్లడించింది. సంపన్నుల రాజధానిగా ముంబై నగరం తన అగ్రస్థానాన్ని పదిలపరుచుకుంది. దేశంలో అత్యధికంగా మహారాష్ట్రలో 1.78 లక్షల సంపన్న కుటుంబాలు ఉండగా, అందులో సింహభాగం (1.42 లక్షలు) ముంబైలోనే నివసిస్తున్నాయి. ఆ తర్వాతి స్థానాల్లో ఢిల్లీ (79,800), తమిళనాడు (72,600), కర్ణాటక (68,800), గుజరాత్ (68,300) రాష్ట్రాలు ఉన్నాయి. దేశంలోని మొత్తం మిలియనీర్లలో 79 శాతం మంది తొలి 10 రాష్ట్రాల్లోనే నివసిస్తున్నారని నివేదిక పేర్కొంది. ముంబై, ఢిల్లీ, బెంగళూరు నగరాలు ఆధిపత్యం ప్రదర్శిస్తుండగా.. హైదరాబాద్, అహ్మదాబాద్, పుణె వంటి నగరాలు కూడా వేగంగా ఎదుగుతున్నాయి. ఆసక్తికరంగా దేశంలో మిలియనీర్ల సంఖ్య వేగంగా పెరుగుతున్నప్పటికీ, బిలియనీర్ల (రూ.100 కోట్లకు పైగా సంపద) వృద్ధి మాత్రం నత్తనడకన సాగుతోంది. 2017-25 మధ్యకాలంలో మిలియనీర్ల సంఖ్య 445 శాతం పెరిగితే, బిలియనీర్ల సంఖ్య కేవలం 5 శాతం మాత్రమే పెరిగింది.

**సంపన్నుల పెట్టుబడులు, ఇష్టాలు ఇవే!**

ఈ నివేదిక కోసం 150 మిలియనీర్ కుటుంబాలపై సర్వే నిర్వహించగా, వారి పెట్టుబడులు, కొనుగోళ్లపై పలు ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. పెట్టుబడుల విషయంలో స్టాక్ మార్కెట్, రియల్ ఎస్టేట్, బంగారానికే వారు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. బ్యాంకింగ్ సేవలకు సంబంధించి ప్రైవేటు బ్యాంకుల్లో హెచ్‌డీఎఫ్‌సీని, అంతర్జాతీయ బ్యాంకుల్లో సిటీబ్యాంకును ఇష్టపడుతున్నారు. ఇక విలాస వస్తువుల విషయానికొస్తే వాచ్‌లలో రోలెక్స్, నగల కోసం తనిష్క్, హోటళ్లలో తాజ్ బ్రాండ్లకు ఓటేస్తున్నట్లు సర్వేలో తేలింది.

# తిరుమలాయపాలెం మండలంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన



సికె న్యూస్ ప్రతినిధి తిరుమలాయపాలెం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తిరుమలాయపాలెం మండల పర్యటనలో భాగంగా గురువారం మూడు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.
కుక్కల తండా గ్రామంలో రూ. 3.50 కోట్ల అంచనా వ్యయంతో బీటీ రోడ్ నిర్మాణానికి, రూ. 25 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మేడిదపల్లి గ్రామంలో రూ. 12 లక్షలతో అంగన్వాడీ భవన నిర్మాణానికి, రూ. 20 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా తిమ్మక్కపేట గ్రామంలో రూ. 3.68 కోట్లతో బీటీ రోడ్, రూ. 10 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజల సౌకర్యం, గ్రామీణ అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల నిర్మాణం ద్వారా గ్రామస్తుల జీవితాలను మరింత సులభతరం చేయడం తమ కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమాలు అనేక మంది ప్రజలకు నేరుగా లాభం చేకూరుస్తాయని మంత్రి తెలిపారు.

# డిస్టిక్ లెవెల్ కుంగ్ ఫు కరాటే టోర్నమెంట్లో అత్యంత ప్రతిభ కనపరిచిన బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ విద్యార్థులు

- బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ ప్రిన్సిపల్ థామస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం




సి కె న్యూస్ షాద్ నగర్:సెప్టెంబర్ 18: సెప్టెంబర్ 14 వ తేదీన మాస్టర్ బాలరాజు మాస్టర్ ఆధ్వర్యంలో డిస్టిక్ లెవెల్ కుంగ్ ఫు కరాటే టోర్నమెంట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మొదటి బహుమతి గోల్డ్ మెడల్ రక్షిత్, చరణ్ తేజ బహుమతులు కేవలం చేసుకున్న సందర్భంగా బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ ప్రిన్సిపాల్ థామస్ రెడ్డి వారి చేతుల మీదుగా విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం బాలరాజ్ మాస్టర్ మాట్లాడుతూ... విద్యార్థులు అందరూ ఈ కుంగ్ ఫు కరాటే పోటీలలో పాల్గొని అద్భుతమైన ప్రతిభను కనబరిచారని ఆత్మస్థైర్యం, శారీరక పట్టుత్వం, మానసిక ప్రశాంతతకు ఈ విద్యలు నేర్చుకోవడం విద్యార్థులకు అత్యంత అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ పవర్ కుంగ్ ఫు బాలరాజ్ మాస్టర్, మాస్టర్ నంది అవార్డు గ్రహీత అహ్మద్ ఖాన్ ( బ్రూస్ లీ ), పి శ్రీనివాస్, సంతోష్, అందే మధు కుమార్, కుంగ్ ఫు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



సెప్టెంబర్ 18 (సీ కే న్యూస్) చేగుంట:చేగుంట మండలం పొలంపల్లి గ్రామానికి చెందిన కొండి లక్ష్మీ గతవారం పోలంపల్లి గ్రామ పంచాయతీ సెక్రటరీ స్రవంతి, కొండి లక్ష్మీ పై కేసు పెట్టడంతో, భయంతో మనస్థాపం చెంది పెద్దచెరువులో పడి మృతి చెందారు, వారి కుటుంబాన్నికి తను వంత సహాయంగా దశదిశ కర్మకు 50 కేజీల బియ్యం అందజేసిన ర్యాపాకుల శకుంతల కృష్ణ గౌడ్, ఈ కార్యక్రమంలో, బిజెపి పార్టీ నాయకులు ఆర్ చంద్రశేఖర్ గౌడ్ గణేష్, రాజు, శ్రీను, శ్రీకాంత్, నరేష్, చింటూ, నర్సింలు, మల్లయ్య, పాల్గొన్నారు,

# చింతకాని ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్సై వీరేందర్



సీకే న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య:చింతకాని ఎస్ఐ నాగులు మేర ఖమ్మం హెడ్ క్వార్టర్స్ కు బదిలీ చేసిన తెలంగాణ ప్రభుత్వం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై వీరేందర్

# "ట్విట్టర్ టిల్లు ...! ముందు నీ ఇంటిని... పార్టీని చక్కబెట్టుకో!!"

- కేటీఆర్ పై మంత్రి పొంగులేటి ఫైర్
- "మూడున్నరేళ్ల తర్వాత వచ్చే ఎన్నికల్లో నువ్వు అమెరికాలో ఉంటావో... ఇండియాలో ఉంటావో తెలీదు" అంటూ సెటైర్లు
- "జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో దమ్ముంటే సత్తా చూపించు" అని సవాల్



సికె న్యూస్ ప్రతినిధి ఏదులాపురం మున్సిపాలిటీ : "నీకు విజన్ ఉందా? నీ నాన్నకు ఉందా తెలుసుకో కేటీఆర్ ... ముందు నీ ఇంటిని, నీ పార్టీని చక్కబెట్టుకో... మూడున్నరేళ్ల తర్వాత వచ్చే ఎన్నికల్లో నువ్వు అమెరికాలో ఉంటావా... ఇండియాలో ఉంటావా అన్నది కూడా రాష్ట్ర ప్రజలకు సందేహమే. దమ్ముంటే రానున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మీ పార్టీ సత్తా చూపించండి" అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కేటీఆర్ కు సవాల్ విసిరారు. గురువారం వరంగల్ క్రాస్ రోడ్‌లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన 80కుటుంబాలకు చెందిన వారు కాంగ్రెస్‌లో చేరగా వారికి మంత్రి స్వయంగా కండువా కప్పి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు ఎప్పటికీ మరవలేనివని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాటు ప్రజల కలలను ఛిద్రము చేసిందని మండిపడ్డారు. వారి హయంలో "ఒకే ఒక లక్ష ఇళ్లు ప్రతి సంవత్సరం కట్టివుంటే, పది లక్షల పేద కుటుంబాలకు గృహాలు అందేవి. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం లాంటి ప్రాజెక్టుల కమీషన్లలో మునిగిపోయింది. పాము కోరల్లో విషం పెట్టుకున్నట్టే, వీరంతా ఒళ్ళంతా విషం నింపుకుని తిరుగుతున్నారని" ఘాటుగా విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజలు బీఆర్ఎస్‌కు గట్టి బుద్ధి చెప్తారని, అసెంబ్లీ , లోక్ సభ ఎన్నికల్లోనే ప్రజలు వారిని పక్కన పెట్టేశారని మంత్రి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పేదలకు ఇళ్లు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు కాంగ్రెస్ పార్టీ వచ్చాక జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, టీపీసీసీ నాయకులు ధరావత్ రామ్మూర్తి నాయక్, బొర్రా రాజశేఖర్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, కళ్ళెం వెంకట్ రెడ్డి, మద్ది మల్లారెడ్డి, బండి జగదీష్, ప్రతాపనేని రఘు, భూక్యా సురేష్ నాయక్, వెంపటి రవి, భుజంగ రెడ్డి, వీరా రెడ్డి, భాస్కర్ నాయక్, ప్రద్యుమ్న చారి, సంగయ్య, వెంకటనారాయణ, తోట వీరభద్రం, కర్లపూడి భద్రకాళి, బానోత్ దివ్య, బానోత్ హరి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అంటే కాంగ్రెస్ అభివృద్ధి అంటే వీర్లపల్లీ శంకర





- అభివృద్ధి పనులను పరిశీలించిన షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంకల్ల చెన్నయ్య
- గ్రంథాలయ జాయింట్ ట్రెజరర్ కత్తి చంద్రశేఖర అప్ప,

సి కె న్యూస్ షాద్ నగర్:సెప్టెంబర్ 18
షాద్ నగర్ నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ,ఎమ్మెల్యే నిధుల ద్వారా 18వ వార్డు అభివృద్ధికి విశేష నిధులు కేటాయించి ప్రాంత ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసిన వార్డు సభ్యులు. 18వ వార్డు రోడ్లను స్వయంగా పరిశీలించిన షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంకల్ల చెన్నయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తంగిడిపల్లి శంకర్,శ్రీనగర్ కాలని అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జమాల్పూర్ చందూలాల్, గ్రంథాలయ జాయింట్ ట్రెజరర్ కత్తి చంద్రశేఖర అప్ప, భీమ్ రెడ్డి, నవీన్ రెడ్డి, శశిధర్, విశాల్, నీరా టి వాసు, పాండురంగారెడ్డి, శ్రీను తదితరులు వారు మాట్లాడుతూ...ఇంతవరకు ఏ ఎమ్మెల్యే చేయని అభివృద్ధిని, నమస్కార్నిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు కేటాయించిన నిధుల వల్ల 18వ వార్డు భాగ్యనగర్ కాలనీ లో వేగంగా అభివృద్ధి జరుగుతోంది. ఇది కాంగ్రెస్ పార్టీ పాలనలోనే సాధ్యమైందని వారఅన్నారు.ప్రజల సహకారం, కాలని సభ్యుల మద్దతుతో ఈ అభివృద్ధి మరింత వైభవంగా ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అంబేద్కర్ విగ్రహం దాడికి ప్రయత్నించిన వ్యక్తిపై చర్యలేవి

రాజ్యాంగం రాసిన అంబేద్కర్ పై దాడి చేసిన పట్టించుకోని అధికారులు

మౌనం వెనక రహస్యం ఏమిటో



సికె న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య : ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం పమ్మి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం 2019లో ఏర్పాటు చేయడం జరిగింది... అంబేద్కర్ విగ్రహంపై రాళ్లతో దాడికి ప్రయత్నించారు, అలాగే విరాళాలు ఇచ్చిన దాతలు పేర్లను రాసినటువంటి గ్రానైట్ బండను పూర్తిగా ధ్వజం చేయడం జరిగింది... ఇలా దాడికి ప్రయత్నించిన వ్యక్తి యొక్క ఫోటోస్ వీడియోస్ ఉన్నా కూడా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చర్చనీయంగా మారింది... రాజ్యాంగం రచించిన డాక్టర్ అంబేద్కర్ కి ఇలాంటి అవమానం జరగడం పట్ల అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు తీవ్రంగా ఖండిస్తున్నారు...
దాడికి ప్రయత్నించిన వ్యక్తి పై చర్యలు తీసుకుపోతే మండలం మరియు జిల్లా వ్యాప్తంగా ఉదృతం చేస్తాం...

# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సేవాపక్షం కార్యక్రమంలో స్వచ్ఛభారత్ నిర్వహణ.





సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబరు 18. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు బొల్ల సుదర్శన్ సారధ్యంలో భారతీయ జనతా పార్టీ ""సేవా పక్షం"""కార్యక్రమం లో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని సంగెం , వర్కట్ పల్లి గ్రామానికి చెందిన శక్తి కేంద్రం పరిధిలో స్వచ్ఛభారత్ మండల కన్వీనర్ మంద నరసింహ, సేవా పక్షం మండల కన్వీనర్ కందుల తానేష ఆధ్వర్యంలో వర్కట్ పల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి గారు హాజరు కావడం జరిగింది. వారు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు శుభ్రంగా ఉండాలని, అందుకు అనుగుణంగా ఈరోజు ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వాసుపత్రిలో నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. అనంతరం ఆస్పత్రిలో ఉన్నటువంటి పేషెంట్లకు సేవాపక్ష కార్యక్రమంలో భాగంగా పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని, బూత్ అధ్యక్షులు మండలోజు రాజేశ్వర చారి గారు ప్రభుత్వ పాఠశాలలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది. గ్రామపంచాయతీ, ఆస్పత్రి సిబ్బందికి శాలువాలతో సన్మానించారు. అదేవిధంగా గోకారం గ్రామంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు ఏల చంద్రశేఖర్ గారు విద్యార్థులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో బిజెపి వలిగొండ మాజీ అధ్యక్షులు నాగేల్లి సుధాకర్ గౌడ్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి గౌడ్, మండల ఉపాధ్యక్షుడు మందుల నాగరాజు, భారతీయ జనతా పార్టీ నాయకులు పోల్ నాగయ్య, నాగేల్లి సాగర్ గౌడ్, గంగాపురం భాస్కర్, గంగాపురం శ్రీనివాస్, పబ్బు రమేష్, ఏరువ కృష్ణ, సైదుల్ రెడ్డి, శశి కుమార్, నాగేల్లి సందీప్ గౌడ్, నారీ లింగస్వామి, మహేష్, చెరుక దానయ్య, గొలనుకొండ అశోక్ వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇండిపెండెంట్ జడ్పిటిసి అభ్యర్థిగా బూసి రెడ్డి శంకర్ రెడ్డి.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),సెప్టెంబర్ 18,బూర్గంపాడు మండలం ఇండిపెండెంట్ అభ్యర్థిగా తాను జెడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లుగా ప్రకటించిన ప్రముఖ కాంట్రాక్టర్ భూసిరెడ్డి శంకర్ రెడ్డి. బూర్గంపాడు మండలం రెడ్డిపాలెం గ్రామానికి చెందిన భూసి రెడ్డి శంకర్ రెడ్డి నేడు భద్రాచలంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాచలం, బూర్గంపాడు అభివృద్ధికి నేతలు ఎవరు ముందుకు రావడంలేదని అభివృద్ధి చేయడం లేదని విమర్శించారు. తాను రాబోయే ఎన్నికల్లో ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం, అభివృద్ధి చేయడం కోసం జడ్పిటిసి అభ్యర్థిగా ఇండిపెండెంట్గా పోటీ చేయనున్నట్లు పేర్కొన్నారు..

# పోషణ్ భి పాడాయ్ భి ట్రైనింగ్ ను వివరిస్తున్న ట్రైనింగ్ సూపర్వైజర్స్ ..



సికె న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య
గత మూడు రోజుల నుంచి చింతకాని మండలంలోని అన్ని గ్రామాల అంగన్వాడీ టీచర్స్ కు తనికెళ్ల రైతు వేదిక నందు పోషణ్ భి పాడాయ్ భి ట్రైనింగ్
యాప్ ను పిల్లల ఎత్తు, బరువును, గర్భిణి స్త్రీల గురించి ఇతర సమాచారాన్ని ఎలా ఎంటర్ చెయ్యాలని, ట్రైనింగ్ క్లాసులను నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో... ట్రైనింగ్ సూపర్వైజర్స్ జ్యోతి , రాజ్యలక్ష్మి గారు,కమల ప్రియ చింతకాని మండలాల్లోని అన్ని గ్రామ అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.

# కాసాని వెంకమ్మ దశబిదిన కార్యక్రమానికి హాజరై ఘన నివాళు లర్పించిన అమరగాని వెంకన్న గౌడ్



సికె న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య
చింతకాని మండలం, నాగులవంచ గ్రామంలో ఇటీవల కాలంలో మరణించిన కసాని వెంకమ్మ దశ బి దిన కార్యక్రమం నాగులవంచగ్రామంలో వంకాయల పాటి ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ అమరగాని వెంకన్న గౌడ్ పాల్గొని నివాళులు పంపించారు అర్పించారు. ఈ కార్యక్రమంలో గోపా వైస్ ప్రెసిడెంట్ డా. తోడేటి దుర్గాప్రసాద్ గౌడ్ గ మోకుదెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు పొలంపల్లి నాగరాజు,మహేష్ గౌడ్,స్వామి గౌడ్, బుచ్చిబాబు గౌడ్,బీజేపీ రామారావు గౌడ్,తొండ సైదయ్య గౌడ్, వాకా వెంకటేశ్వరరెడ్డి, ఆదార్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కుక్కల నాగేశ్వరరావు గౌడ్ తదితరులు

# తెలంగాణ సాయుధ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులు మాత్రమే.

- సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి.
- తెలంగాణ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ప్రజా పోరాటాలు నిర్వహించాలి.
- సిపిఐ ఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి.
- సిపిఐ ఎం 14 వ వార్డ్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 18,**భూమికోసం భుక్తి కోసం ఎట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి మతం రంగు పూసి తెలంగాణ పోరాట చరిత్రను బిజెపి అవమానిస్తుందని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి ఆరోపించారు. బుధవారం స్థానిక అశోక్ నగర్ కొత్త కాలనీ 14వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో సిపిఐఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామా రావు అధ్యక్షతన జరిగిన తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 1951 వరకు జరిగిన రైతాంగ సాయుధ పోరాటం లో 4,000 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు అసువులు భాసారని అన్నారు. ఆ పోరాటం ఫలితంగా 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచడం జరిగిందని భూస్వాములకు దొరలకు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటాన్ని మతాలకు మధ్య జరిగిన యుద్ధం లా బిజెపి వక్రీకరించడం సరైంది కాదని నర్సారెడ్డి హితవు పలికారు. పుచ్చలపల్లి సుందరయ్య నుండి ఎంతోమంది కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు తెలంగాణ సాయుధ పోరాటాన్ని ముందుండి నడిపించారని తెలంగాణ వీరోచిత పోరాటానికి నిజమైన వారసులు కేవలం కమ్యూనిస్టులు మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. వీర తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను నేటితరం యువతకు తెలియజేసేందుకు ఈనెల 10 నుండి 18 వరకు సిపిఐ ఎం ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలను నిర్వహిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ సభలలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ చరిత్రను తెలుసుకోవాలని కోరారు

**సాయిధరైతంగా పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలి**

గడ్డం స్వామి సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి

నీళ్లు నియమాకాల కోసం తెలంగాణ తొలి మలిదశ ఉద్యమాలు జరిగాయని ఎంతోమంది తమ ప్రాణాలను బలి చేసుకొని స్వరాష్ట్రను సాధిస్తే గతంలో పాలించిన కెసిఆర్ నేడు ప్రజాపాలన చెప్పుకుంటున్న కాంగ్రెస్ రెండు ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తుందని ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్మించడమే సాయుధ పోరాట అమరులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఐఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. దొడ్డి కొమరయ్య నుండి చిట్యాల ఐలమ్మ వరకు ఎంతోమంది కమ్యూనిస్టు యోధులు వీర తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులయ్యారని అన్నారు నీ బాంచన్ దొర అని కాళ్ళు మొక్కిన చేతులే తుపాకీలు పట్టి దొరల గడీలను బద్దలు కొట్టాయని అటువంటి పోరాట వీరులకు కమ్యూనిస్టులు నిజమైన వారసులని గడ్డం స్వామి స్పష్టం చేశారు. తెలంగాణ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ విమోచన దినం,విద్రోహ దినం అనే రకరకాల పేర్లతో మతాల మధ్య చిచ్చులు పెట్టె ప్రయత్నం చేస్తున్న బిజెపికి ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్ శాఖ కార్యదర్శి గోవర్ధన ఝాన్సీ ఎర్రం శెట్టి పూర్ణిమ డివైఎఫ్ఐ నాయకులు సతీష్ బాబు స్థానిక నాయకులు చెన్నూరి వెంకటరమణ భవాని రాము జానకమ్మ లక్ష్మీ కన్నమ్మ హైమావతి పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు

# భార్యను చంపిన భర్త.

- కుటుంబ కలహాలే కారణం అంటున్న స్థానికులు.
- నవ్య శ్రీ చావుకు పలు అనుమానాలు దారితీస్తున్నాయి.
- నవ్యశ్రీని చంపి అత్త మామల కు ఫోన్ చేసిన పింగిలి శ్రీనివాస్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దుమ్ముగూడెం ప్రతినిధి, (సాయి కౌశిక్),సెప్టెంబర్ 18,** దుమ్ముగూడెం మండలం గంగోలు గ్రామంలో జరిగిన ఘటన వివరాలు లోకి వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం సుజాతనగర్ గ్రామం లో కత్తి నవ్యశ్రీని గంగోలు గ్రామంలో పింగిలి శ్రీనివాస్ అనే వ్యక్తికి ఇచ్చి 13 సంవత్సరాల క్రితం తల్లిదండ్రుల వివాహం చేశారు పెళ్లిలో పెట్టాల్సిన పూర్తి లాంచనాల ను తల్లిదండ్రులు క్రమ క్రమంగా ఇచ్చుకున్నారు. ఇదే అదునుగా భావించి ఫింగిలి శ్రీనివాస్ ప్రవర్తనలో లోపం ఏర్పడి భార్యపై తరచు అనుమానంతో వేధించేవాడు శ్రీనివాస్ అక్క మరియు తల్లితో కలిసి ఆమెను చిత్రహింసలు పెడుతూ అదనపు కట్నం తెమ్మని ఇబ్బందులకు గురి చేస్తూ ఉండేవాడు ఈ విషయాన్ని నవ్య తల్లిదండ్రులకు వివరించగా తల్లిదండ్రులు నవ్యశ్రీ కి నచ్చచెప్పి కాపురానికి పంపేవారు ఇది తరచుగా జరుగుతు ఉండేది. సెప్టెంబర్ నెల 16వ తారీకు మసీదు లైన్ లో కిరాయి కి ఉంటున్న ఇంట్లో భార్యను పిడుగులు గుద్ది తలపై జాతి పై ముఖం పై గాయాలు చేసి నవ్య శ్రీని చంపేశాడు అని స్థానికులు చెబుతున్న మాట. ఈ విషయం పై బూర్గంపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు నవ్య శ్రీ మృతిపై పూర్తి విచారణ జరిపించి పింగిలి శ్రీనివాస్ పై తగిన చర్య తీసుకుంటామని తెలియజేశారు.

## విద్యార్థులకు టై మరియు బెల్ట్ అందజేసిన పూర్వ విద్యార్థులు





**సి కె న్యూస్ ప్రతినిధి:**ఎం పి పి యస్ నాయకన్ గూడెం పాఠశాల విద్యార్థులకు టై మరియు బెల్ట్ లను కూసుమంచి మండల విద్యాశాఖ అధికారి బివి రామాచారి మరియు నాయకన్ గూడెం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం రవీందర్ రెడ్డి అందజేశారు. పాఠశాల పూర్వ విద్యార్థులైన కిలారు రామారావు మరియు కొండపల్లి జయపాల్ రెడ్డి 12వేల రూపాయలు ఖర్చుపెట్టి టై బెల్టులను సమకూర్చారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తోటి వారికి సహాయం చేస్తూ మానవతా విలువలను పెంపొందించాలని కోరుతూ పూర్వ విద్యార్థులను అభినందించారు అదేవిధంగా చేతన ఫౌండేషన్ ద్వారా పాఠశాలకు బహూకరించబడిన టీవీని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వర్ణకుమారి ఉపాధ్యాయులు రమాదేవి నరసయ్య నాగేందర్ మరియు భారతి మొదలగు వారు పాల్గొన్నారు.

## పి.ఎం. వికసిత్ భారత్ ఉద్యోగ యోజన పథకాన్ని వినియోగించుకోవాలి..

ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్ శ్రీనివాస్


**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం సెప్టెంబర్ -18:**కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన పథకాన్ని 2025 ఆగస్టు 1 నుండి ప్రారంభించినట్లు, అవసరమైన ఉద్యోగులు, యాజమాన్యులు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్–%××% వై.డి. శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉపాధి అవకాశాలను పెంపొందించడం, యువతలో ఉపాధి సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడం, సామాజిక భద్రతను మెరుగు పరచడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యమని చెప్పారు.

ఈ పథకం క్రింద కొత్తగా ఉద్యోగంలో చేరిన వారికి ఒక నెల జీతం (గరిష్టంగా రూ.15,000) రెండు విడతలుగా నేరుగా ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, అదేవిధంగా, కొత్త ఉద్యోగులను నియమించే తయారీ రంగం యజమానులకు ప్రతీ ఉద్యోగి పైన నెలకు 3 వేల వరకు ప్రోత్సాహకం 2 సంవత్సరాల పాటు అందజేయబడుతుందని, తయారీ రంగానికి ఈ సౌకర్యాలు నాలుగేళ్లపాటు వర్తిస్తాయని వివరించారు.

యజమానులు తప్పనిసరిగా ఎంప్లాయర్ పోర్టల్ లోని %ూవీఎదీ౯ శ్రీఱఅఎ% ద్వారా నమోదు చేసుకోవాలని సూచిస్తూ, మరిన్ని వివరాల కోసం వరంగల్ పీఎఫ్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్ శ్రీ వై. డి. శ్రీనివాస్ సూచించారు.

## సాయి మందిరంలో సబ్ కలెక్టర్, తహసిల్దార్ పూజలు.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి,( సాయి కౌశిక్) సెప్టెంబర్ 18,**జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీశ్రీశ్రీ భద్రాచల షిరిడి సాయి బాబా వారి మందిరాన్ని గురువారం భద్రాచలం సబ్ కలెక్టర్ తొలి సారిగా దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో వారిని ఆలయ చైర్మన్ కొమ్మనాపల్లి ఆదినారాయణ ఆహ్వానించి వారి గోత్రనామాలతో అర్చన ఆశీర్వచనం అనంతరం శాలువాతో సత్కరించి బాబా వారి చిత్రపటాన్ని అందజేశారు. అలాగే భద్రాచలం తహసిల్దార్ డి. వెంకటేశ్వరరావు గురువారం మధ్యాహ్నం బాబా వారిని దర్శించుకున్నారు, వారిని కూడా ఆలయ మర్యాదలతో ఆహ్వానించి శాలువా పూలదండతో సత్కరించారు. మధ్యాహ్న హారతిలో తాసిల్దార్ చేత హారతి పట్టించారు. బాబా వారి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం అన్న ప్రసాదం స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొమ్మనాపల్లి ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి అబ్బినేని శ్రీనివాసరావు, కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు,ఆర్ ఐ నరసింహారావు, మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వర్కుడుపల్లి. సంగం .గోకారం. గ్రామాలలో సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం.

వలిగొండ భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు బొల్ల సుదర్శన్ సారధ్యంలో.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబరు 18.** భారతీయ జనతా పార్టీ “”సేవా పక్షం”””కార్యక్రమం లో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని సంగెం , వర్కట్ పల్లి గ్రామానికి చెందిన శక్తి కేంద్రం పరిధిలో స్వచ్ఛభారత్ మండల కన్వీనర్ మంద నరసింహ, సేవా పక్షం మండల కన్వీనర్ కందుల తానేష ఆధ్వర్యంలో వర్కట్ పల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి గారు హాజరు కావడం జరిగింది. వారు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు శుభ్రంగా ఉండాలని, అందుకు అనుగుణంగా ఈరోజు ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వాసుపత్రిలో నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. అనంతరం ఆస్పత్రిలో ఉన్నటువంటి పేషెంట్లకు సేవాపక్ష కార్యక్రమంలో భాగంగా పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని, బూత్ అధ్యక్షులు మండలోజు రాజేశ్వర చారి గారు ప్రభుత్వ పాఠశాలలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది. గ్రామపంచాయతీ, ఆస్పత్రి సిబ్బందికి శాలువాలతో సన్మానించారు. అదేవిధంగా గోకారం గ్రామంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు ఏల చంద్రశేఖర్ గారు విద్యార్థులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో బిజెపి వలిగొండ మాజీ అధ్యక్షులు నాగెల్లి సుధాకర్ గౌడ్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి గౌడ్, మండల ఉపాధ్యక్షుడు మందుల నాగరాజు, భారతీయ జనతా పార్టీ నాయకులు పోల్ నాగయ్య, నాగెల్లి సాగర్ గౌడ్, గంగాపురం భాస్కర్, గంగాపురం శ్రీనివాస్, పబ్బు రమేష్, ఏరువ కృష్ణ, సైదుల్ రెడ్డి, శశి కుమార్, నాగెల్లి సందీప్ గౌడ్, నారీ లింగస్వామి, మహేష్, చెరుక దానయ్య, గొలనుకొండ అశోక్ వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు







## కమ్మదనం బాలికల గురుకుల పాఠశాలలోకి విద్యార్థి సంఘాలను అనుమతించని వార్డెన్

- విద్యార్థులకు ఎన్నో సమస్యలు ఉన్నాయని పక్క సమాచారం
- సందర్శనకు వెళ్తే...విద్యార్థి సంఘాల ప్రవేశానికి అడ్డుకట్ట.
- ఏ సమస్య లేకపోతే లోపలికి ఎందుకు అనుమతించరు.?
- ప్రశ్నించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్




**సి కె న్యూస్ షాద్ నగర్:సెప్టెంబర్ 18:** రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలంలోని కమ్మదనం తెలంగాణ సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో సమస్యలు ఉన్నాయని పక్కా సమాచారం వచ్చిన నేపథ్యంలో విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ పాఠశాలను సందర్శించడానికి వెళ్ళారు. అయితే వాచ్మేన్ అడ్డుకోవడంతోపాటు, ప్రిన్సిపాల్ కూడా స్పష్టంగా లోపలికి అనుమతి లేదని తేల్చి చెప్పారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏ సమస్యలు లేకుంటే లోపలికి ఎందుకు అనుమతించట్లేదు..? అని ఆయన ప్రశ్నించారు.విద్యార్థుల సమస్యలను వెలుగులోకి తెచ్చి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళడమే విద్యార్థి సంఘాల ఉద్దేశమని, అలాంటి సంఘాలను అడ్డుకోవడం అనేది విద్యా హక్కులను అణచివేయడమేనని ఆయన వ్యాఖ్యానించారు.ప్రభుత్వం నిజంగానే అన్ని మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పిస్తే విద్యార్థి సంఘాల సందర్శనలను ఎందుకు నిరోధిస్తున్నారని ఆకాష్ నాయక్ ప్రశ్నించారు. విద్యార్థి సమస్యలపై చర్చించాల్సిన సమయంలో సంఘాలపై నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడం సరికాదని ఆయన హెచ్చరించారు.విద్యార్థుల కోసం పోరాడే సంఘాలను అడ్డుకుంటే ప్రజలు మౌనం వహించరు. తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. గట్టి గుణపాఠం చెప్పేందుకు విద్యార్థి సమాజం సిద్ధంగా ఉందని ఆకాష్ నాయక్ స్పష్టం చేశారు.

## సెప్టెంబర్ 20న జాబ్ మేళా నిర్వహణ .... జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్

**ఎం.ఎస్.ఎన్. లేబరోటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ నందు 200 ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, సెప్టెంబర్-18:**జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ఎం.ఎస్.ఎన్. లేబరోటరీస్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ లో ప్రొడక్షన్ ట్రైనిగా ఉద్యోగాలు కల్పించుటకు సెప్టెంబర్ 20న శనివారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

2024-25 సంవత్సరంలో పాస్ ఔట్ అయిన ఇంటర్ ఎంపీసీ/ బైపీసీ, ఎం.ఎల్.టి., బ్రిడ్జి కోర్సు/ ఫార్మా టెక్ అర్హత గల 18 నుండి 25 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 15 వేలు ఉంటుందని అన్నారు. అంతేకాకుండా డిగ్రీ బి.ఎస్సీ చదువు కోవడానికి ఆర్థిక సహాయం, వసతి సౌకర్యం ఎం.ఎస్.ఎన్. లేబరోటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

మొత్తం 200 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు అర్హత గల యువకులు హాజరు కావాలని, ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9154679103 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సేంద్రీయ పద్ధతిలో పండించే పంటల వలన ఆరోగ్యానికి మరియు పర్యావరణానికి మేలు - మధిర వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర





**సికే న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య :**18/09/2025, గురువారం నాడు సహాయ వ్యవసాయ సంచాలకులు మధిర ఎస్ విజయ్ చంద్ర చింతకాని మండలంలోని పాతర్ల పాడు గ్రామంలో సేంద్రీయ పద్ధతిలో పండించే పంటలను పరిశీలించడం జరిగింది దీనిలో భాగంగా బొర్రా శ్రీనివాసరావు వరి పంటను పరిశీలించడం జరిగింది సేంద్రీయ పద్ధతిలో పంటలు పండించడం వలన ఆరోగ్యానికి మరియు పర్యావరణానికి ఎటువంటి హానికారం ఉండదని దీని ద్వారా పంటలను పండించడం వలన తక్కువ ఖర్చు మరియు అధిక దిగివండి పొందవచ్చునని రైతులకు వివరించడం జరిగింది రైతులందరూ కూడా సేంద్రియ పద్ధతిలో సాగు చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోములపల్లి మానస మరియు వ్యవసాయ విస్తీర్ణ అధికారి తేజ మరియు పాతర్లపాడు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది

## మొగిలి పాక గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపినారు.











**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 18.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని మొగిలిపాక గ్రామంలో ఈరోజు ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులతో మీడియా ఛానల్ వారు మాట్లాడడం జరిగింది గ్రామంలో ఎన్ని ఇండ్లు వచ్చినాయి ఏ స్టేజి వరకు ఇండ్లు పూర్తి స్థాయిలో ఉన్నాయని విషయం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.

గత ప్రభుత్వము ఇల్లు లేని నిరుపేదలను పట్టించుకోలేదని మాటల వరకే పరిమితమైనదని ఒక ఇల్లు కూడా గ్రామానికి కేటాయించి పూర్తి చేయించలేదని ఎమ్మెల్యే ద్వారా ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలకు 20 ఇండ్లు మంజూరు చేయించడం జరిగిందని దాదాపు అన్ని ఇండ్లు వీస్మెంటు స్టేజి దాటి సజ్జలు వరకు రెండో స్టేజి పూర్తిగా నిర్మాణం అవుతున్నాయని.

నిరుపేదలు 20 సంవత్సరాల నుండి రేకుల ఇండ్లలో గుడిసెలలో జీవనోపాధి చేసిన వారు ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం చాలా సంతోషం వ్యక్తం తెలిపినారని మీడియా ద్వారా లబ్ధిదారులు మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు తెలిపినారు.

## వెంకమ్మ చిత్రపటానికి పలువురు నివాళులు .



**సికే న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య** :మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన కాసాని వెంకమ్మ చిత్రపటానికి పలువురు నివాళులర్పించారు.

కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, చింతకాని మండల టిఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి లచ్చయ్య, అంబటి వెంకటి, బిజెపి మండల కన్వీనర్ మద్దినేని వెంకటేశ్వరరావు,సిపిఎం నాయకులు రౌతు అప్పారావు, గౌడ సంఘం జిల్లా నాయకులు అమర్ గాని వెంకటేశ్వర్లు, తోడేటి దుర్గాప్రసాద్,నాగులవంచ గ్రామ పెద్దలు బైరు శ్రీరాములు , కాసాని బాల కుమార్ గౌడ్, కాసాని బుచ్చిబాబు,బైరు వెంకటేశ్వర్లు, కాసాని రాములు, కందిమల్ల రవి , అనగాని శ్రీను, కాసాని మహేష్,మంద భాస్కర్, కందిమల్ల కాసియ, కందిమల్ల బుల్లయ్య, అనగానే కళ్యాణ్ కుమార్,

బైర గోపి, అనగానే చిన్న వీరబాబు , గంగరాజుల కృష్ణ,

కందిమల్ల వీరబాబు, బైరు అప్పారావు పోలీస్, బైరు పెద్ద అప్పారావు, కందిమల్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అడవులను పెంచుతూ, వనసందనను ప్రతి ఒక్కరూ కాపాడాలి...



- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- సత్తుపల్లి సమగ్ర అభివృద్ధికి చర్యలు
- సింగరేణి ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి డీఎంఎఫ్టీ నిధులు
- నీలాద్రి అర్బన్ పార్క్ లో పలు అభివృద్ధి పనులు, అటవీశాఖ మీటింగ్ హాల్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల

**సికె న్యూస్ ప్రతినిధి సత్తుపల్లి, సెప్టెంబర్ 18:**
సత్తుపల్లి సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.

మంత్రి, గురువారం సత్తుపల్లి పట్టణంలోని నీలాద్రి అర్బన్ పార్క్ లో నూతనంగా ఏర్పాటు చేసిన చైన్ లింక్ ఫెన్సింగ్, ఎకోఫ్రెండ్లీ సఫారీ వెహికల్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయనంద్, సిసిఎఫ్ భీమా నాయక్, జిల్లా అటవీశాఖ అధికారి సిద్దార్థ్ విక్రం సింగ్ లతో కలిసి ప్రారంభించారు. బ్యాటరీ అపరేటెడ్ వెహికల్ లో కలెక్టర్ ను ప్రక్కన కూర్చోపెట్టుకొని మంత్రి డ్రైవింగ్ చేస్తూ పార్క్ మొత్తం వీక్షించారు.

తర్వాత సత్తుపల్లి ఖమ్మం ప్రధాన రోడ్డులోని అటవీశాఖ డివిజన్ కార్యాలయం నందు అటవీ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించి మొక్కను నాటారు. పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన పోడియంను ప్రారంభించారు.

అనంతరం అటవీశాఖ సత్తుపల్లి కార్యాలయంలో నూతనంగా నిర్మించిన మీటింగ్ హాల్ ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. అడవుల సంరక్షణ పర్యవేక్షణ కోసం అటవీ సిబ్బందికి రక్షణ పరికరాలు, మొబైల్ ఫోన్ లను మంత్రి అందజేశారు.

. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ సత్తుపల్లి పట్టణ సుందరీకరణ కోసం చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రజల హృదయాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు చిరస్థాయిలో నిలిచిపోతారని అన్నారు.

బేతుపల్లి హై లెవెల్ కెనాల్, వేంసూరు ఎత్తిపోతల పథకం వంటి కొన్ని అభివృద్ధి పనులను భగవంతుడు శ్రీరామచంద్రుని ఆశీస్సులతో పూర్తిచేసే అవకాశం సత్తుపల్లి ప్రజలు తనకు అందించారని మంత్రి తెలిపారు.

రాజకీయాల, పార్టీలకతీతంగా సత్తుపల్లి కేంద్రంగా గ్రీన్ ఫీల్డ్ హైవే, రైల్వే లైన్, నీటి పారుదల సౌకర్యం కల్పన అభివృద్ధి పనులు జరిగేందుకు తన వంతు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. సత్తుపల్లి గౌరవం కాపాడే విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పని చేయాలని అన్నారు.

నీలాద్రి అర్బన్ పార్క్ అభివృద్ధి కోసం ప్రతిపాదనలు తయారు చేస్తే ప్రభుత్వంతో చర్చించి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని అన్నారు. సత్తుపల్లిలో జరిగే పని రాష్ట్రమంతా విస్తరించేలా చూడాలని అన్నారు. మన దగ్గర ఉన్న చెరువు, బడి, కళాశాల, రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఆర్థిక పరిస్థితులకు ఇబ్బందులు ఉన్న ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. సింగరేణి వల్ల సత్తుపల్లి నియోజక వర్గ పరిధిలో ఉత్పన్నమయ్యే పర్యావరణ కాలుష్యాన్ని తగ్గిస్తూ నష్టపోయిన గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసేలా సంబంధిత శాఖ మంత్రి, సింగరేణి ఎండితో చర్చిస్తామని, దీనికి అనుగుణంగా సమగ్ర రిపోర్టు తయారు చేయాలని తెలిపారు.

సీతారామ ఎత్తిపోతల పథకం క్రింద యాతాలకుంట టన్నెల్, ఇతర పనులు పూర్తి చేసేందుకు అవసరమైన భూ సేకరణ పూర్తి చేస్తే రాబోయే జూన్ నాటికి గోదావరి జలాలను తీసుకుని వస్తానని మంత్రి తెలిపారు. వేంసూరు మండలానికి కృష్ణ జలాలతో పాటు గోదావరి జలాలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఆయిల్ పామ్ పంట సాగు విస్తరిస్తున్న నేపథ్యంలో కల్లూరు గూడెంలో మరో ఫ్యాక్టరీ నిర్మాణం చేస్తున్నామని అన్నారు. ఆయిల్ పామ్ పంట ఉత్పత్తి పెరిగేందుకు తెనే టీగలను పెంచాలని అన్నారు.

చిన్నపిల్లలు ఆకర్షితులయ్యే విధంగా జంతువులు, ఇతర వసతులను పార్కులో ఏర్పాటు చేయాలని, దీనికి అవసరమైన పూర్తి సహాయ, సహకారం ప్రభుత్వం తరపున అందిస్తామని అన్నారు. మొక్కల పెంపకం ప్రణాళిక ప్రకారం చేయాలని, రోడ్ల విస్తరణ ప్రణాళికలు ఉన్న ప్రదేశాలలో రోడ్లకు కొంత దూరంలో మొక్కలు పెట్టాలని, కరెంట్ తీగలు క్రింద ఎటువంటి మొక్కలు పెట్టాలో ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సత్తుపల్లి ప్రాంతంలో ఓపెన్ కాస్ట్ మైనింగ్ ద్వారా వచ్చే దుష్పరిణామాలను తగ్గించేందుకు వీలుగా అర్బన్ పార్క్ ను వీలైనంత మేరకు ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని, మంత్రివర్యులతో కలిసి నీలాద్రి అర్బన్ పార్క్ లో అభివృద్ధి పనులు ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు.

అర్బన్ పార్క్ అభివృద్ధికి కృషి చేస్తున్న ఆటవీ శాఖ సిబ్బందికి కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. సాంకేతికతను వినియోగిస్తూ నీలాద్రి అర్బన్ ఫారెస్ట్ లో మనం సృష్టించిన వన సంపదను శాశ్వతంగా కాపాడుకోవాలని కలెక్టర్ తెలిపారు.

అర్బన్ ఫారెస్ట్ సంరక్షణ కోసం అటవీ శాఖకు డ్రోన్ కెమెరాలను అందించడం జరుగుతుందని, వెలుగు మట్ల, నీలాద్రి అర్బన్ ఫారెస్ట్ సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అర్బన్ ఫారెస్ట్ సందర్శనకు ప్రజలు అధిక సంఖ్యలో వచ్చేలా చూస్తే వన సంపద సంరక్షణకు ఉపయోగపడుతుందని అన్నారు.

వీకెండ్స్ లో పిల్లలు అర్బన్ పార్కు వచ్చి సరదాగా గడిపేలా ఏర్పాట్లు చేయాలని, దీని ద్వారా పార్క్ ఆదాయం పెరిగి పార్క్ నిర్వహణకు నిధులు ఉపయోగ పడతాయని అన్నారు. పార్కులో ఆనిమల్స్ పెట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

ప్రతి నెలా అటవీ సంరక్షణ కోసం ఎఫ్.పి.సి. కమిటీ సమావేశాలు నిర్వహించి క్షేత్ర స్థాయిలో ఉత్పన్నమయ్యే చిన్న, చిన్న సమస్యలు ఏర్పాటుకు పరిష్కరించుకోవాలని అన్నారు. అడవుల సంరక్షణకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఎస్ మంజుల, సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు మార్కెట్ కమిటి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర కృషితో మెరుగైన ఫలితాలు సాధ్యం....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఒకసారి చేసిన పొరపాట్లను మరోసారి పునరావృతం చేయవద్దు
- ప్రణాళిక ప్రకారం పరీక్షలకు సన్నద్ధం కావాలి
- ఖమ్మంలో నిట్, ఐఐటీ విద్యార్థినుల కొరకు తొలి మెనారిటీ సొసైటీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్
- ఖమ్మం టి.జి.ఎం.ఆర్.జె.సి. బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, సెప్టెంబర్-18:** విద్యార్థులు నిరంతరాయంగా కృషి చేస్తే మెరుగైన ఫలితాలు సాధ్యం అవుతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

ఖమ్మం రాపర్తి నగర్ లోని టి.జి.ఎం.ఆర్.జె.సి బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించారు. కాలేజ్ లో లైబ్రరీ, పాఠ్యపుస్తకాలు, తరగతి గదులను తిరుగుతూ సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థినీల తల్లిదండ్రులతో కలెక్టర్ ముచ్చటించారు. పిల్లలకు విద్యావసరాలను కల్పించామన్నారు. విద్యార్థులతో ఆత్మీయంగా సంభాషించి, వారికి ప్రేరణనిచ్చేలా తన జీవిత అనుభవాలను కలెక్టర్ పంచుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కేంద్రంలో విద్యార్థినుల కోసం సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ చాలా క్లిష్టమైన దశ అని, మన భవిష్యత్తు ఇంటర్ పై ఆధారపడి ఉంటుందని, తన జీవితంలో కూడా ఇంటర్ దశలో బాగా రాణించడం వల్ల బిట్స్ పిలానీ లో సీటు వచ్చిందని, తర్వాత సివిల్స్ రాయడం జరిగిందని అన్నారు.

ఇంటర్ లో బాగా చదివితే మంచి కెరియర్ లభిస్తుందని అన్నారు. డిగ్రి, ప్రొఫెషనల్ కోర్సులు చదివేందుకు మంచి కళాశాలలో సీటు సంపాదించడం చాలా ముఖ్యమని అన్నారు. పోటీ పరీక్షలో రాణించి మంచి కళాశాలలో సీటు సంపాదిస్తే నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలు, మంచి వాతావరణం లభిస్తుందని, మన సామార్థ్యాన్ని పూర్తి స్థాయిలో బయటకు తీసుకొనిరావచ్చని అన్నారు.

సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ద్వారా నీట్, జేఈఈ పోటీ పరీక్షలు రాసేందుకు నాణ్యమైన శిక్షణ మంచి నైపుణ్యం కల్గిన అధ్యాపకులు అందించడం జరుగుతుందని, ప్రైవేట్ కోచింగ్ సెంటర్లకు ధీటుగా బోధన ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పోటీ పరీక్షలకు అవసరమైన అన్ని రకాల స్టడీ మెటీరియల్స్ అందిస్తామని, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ మంచి ఫలితాలు సాధించాలని కలెక్టర్ సూచించారు.

పోటీ పరీక్షల్లో రాణించాలంటే మనపై మనకు అపార నమ్మకం ఉండాలని, ఏ సందర్భంలో కూడా అపనమ్మకం దరిదాపుల్లోకి రానివ్వద్దని అన్నారు. సక్సెస్ కు షార్ట్ కట్స్ ఉండవని, కష్టపడితేనే మన లక్ష్యాలను మనం చేరుకోవచ్చని అన్నారు. మనం ఒత్తిడి తీసుకుంటే మంచి ఫలితాలు సాధ్యం కాదని, పరీక్షలకు బాగా ప్రిపేర్ అయి ఒత్తిడినీ దూరం చేసుకోవాలని అన్నారు.

ప్రతి రోజూ ఏ సబ్జెక్టు ఎంత చదవాలి అనే అంశం ముందుగా ప్రణాళిక తయారు చేసుకొని దానిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. జీవితంలో విజయాల కంటే మనం వైఫల్యాల నుంచి ఎక్కువ నేర్చుకుంటామని,ఒకసారి చేసిన పొరపాటు మరోసారి పునరావృతం కాకుండా జాగ్రత్త పడితే మంచి విజయాలు సాధ్యం అవుతాయని అన్నారు.

మనం ఇతరులతో ఎప్పుడూ పోటీ పడవద్దని, గతంలో మనకు వచ్చిన ఫలితాల కంటే మెరుగ్గా రాణించేందుకు కృషి చేయాలని, ప్రతి రోజూ ఫ్రెష్ గా స్టార్ట్ చేయాలని,పాత విషయాలను, వైఫల్యాలను ఆలోచిస్తూ సమయం వృధా చేయవద్దని అన్నారు. వైఫల్యాలతో మన ప్రయత్నాలను ఆపవద్దని, తన జీవితంలో కూడా 5వ ప్రయత్నంలో ఐఏఎస్ కు సెలక్ట్ కావడం జరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, మైనారిటీ శాఖ ఆర్ఎల్సీ అరుణకుమారి, ప్రిన్సిపాల్ చుండు అఖిల, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలల సమస్యలను పరిష్కరించండి




- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి
- బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ మంజూరు చేయాలి
- విద్యారంగం పట్ల నిర్లక్ష్యం తగదు
- ఏఐఎస్ఎఫ్ నేత లక్ష్మణ్

**సికే న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య**
**బోనకల్:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల ను తక్షణమే పరిష్కరించాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలని ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మదుపల్లి లక్ష్మణ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బోనకల్ లో గురువారం ముఖ్య కార్యకర్తలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలు సమస్యలు విలియతాండం చేస్తుంటే ప్రభుత్వం ఆంటి అంటనట్టుగా వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ కనీసం విద్యారంగం పట్ల విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తుందన్నారు.

విద్యారంగం పట్ల గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబించిందో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విద్య వ్యతిరేక విధానాలని అవలంబిస్తుందన్నారూ శిథిలావస్థకు చేరుకున్న భవనాల స్థానంలో కొత్త భవనాలు నిర్మించి విద్యార్థుల అనుగుణంగా మరుగుదొడ్లు మూత్రశాలను మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పిస్తామని ప్రభుత్వ విద్యారంగానికి పెద్దపీఠమేస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం నేటికీ హామీలు అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ స్పందించి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలని అదేవిధంగా బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ మంజూరు చేయాలని విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్ర ప్రభుత్వంపై ఆందోళనకు సిద్ధం అవుతామని ఆయన హెచ్చరించారు

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మీరా. వంశి మనోజ్ ఏఐఎస్ఎఫ్ బోనకల్ మండల నాయకులు సాయి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై కొరడా దులిపించిన డిప్యూటీ సీఎం



సికె న్యూస్ చింతకాని ప్రతినిధి .జి పిచ్చయ్య

చింతకాని మండలంలో ఇద్దరు అధికారులపై బదిలీ వేటు

పరోక్షంగా నియోజకవర్గంలోని అధికారులకు హెచ్చరికలు జారీ

# చింతకాని మండలం నూతన తాసిల్దార్ గా బాబ్జి ప్రసాద్



సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి :చింతకాని తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి బదిలీ

## చారిత్రాత్మకమైన తెలంగాణ సాయుధ రైతంగా పోరాటాన్ని వక్రీకరించి హిందూ ముస్లిం మతాల మధ్య జరిగిన పోరాటామని బిజెపి ప్రచారం చేయడం సిగ్గుచేటు

సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య

యాచారం సీ కే న్యూస్ ప్రతినిధి,యాచారం మండల పరిధిలోని ధర్మన్న గూడా గ్రామంలో బుధవారం రాత్రి అమర వీరుల స్తూపం దగ్గర తెలంగాణ సాయుదా రైతంగా పోరాట వారోత్సవాల కార్యక్రమానికి పి రమేష్ సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి అధ్యక్షత వహించాడు సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ పి అంజయ్య మాట్లాడుతూ నైజం రా జ కారులు భూస్వాములు పేద ప్రజలపై ముక్యంగా మహిళలపై సాగించిన అరాచకాలు మానభంగాలు దాడులు దౌర్జన్యాలు అణిచి వేతలు విపరీతమైన పన్ను వసులు.భూమి భుక్తి వెట్టి చాకిరీ విముక్తి వ్యతిరేకంగా నిబంచన్ దొర కాళ్ళ మొక్కుతా అనేనుండి బంధుకులు చేత పట్టి ఎర్రజండా నాయకత్వంలో సాగిన పోరాటం చరిత్ర లికించ బడింది ఈ పోరాటంలో దొడ్డి కొమరయ్య తొలి అమరాత్వం చిట్యాల ఐలమ్మ పండించిన ధాన్యన్ని తీసుక పోకుండా రజాకార్ల భూస్వాముల గుండాలను ఎదిరించి ధన్యాన్ని కాపాడుకున్న గొప్ప ధైర్యశాలి విరానారి చాకలి ఐలమ్మ గార్ల పోరాట స్ఫూర్తితో 3000 వేల గ్రామాలకు విస్తరించి లక్షలాది మంది ప్రజలు పెద్ద ఎత్తున పోరాటం లోకి వచ్చి వారిని తరిమి తరిమి కొట్టి పోరాటం లో 4000 మంది కమ్యూనిస్టుల బలిదానం పలితంగా రజాకార్ లు భూస్వాములు తోక ముడిచి పారిపోవడం జరిగింది అనంతరం 10 లక్షల ఎకరాల భూములు పంచిన చరిత్ర ఎర్రజండా కమ్యూనిస్టులది. 3000 వేల గ్రామలల్లో గ్రామ స్వరాజ్యలు ఏర్పడినవి ఇట్లాంటి చరిత్ర ను ఈ పోరాటంలో చరిత్ర లేని బీజేపీ %=నూ%. హిందూ ముస్లిం ల మధ్య జరిగిన పోరాటంగా చిత్రికారించి 2 మతాల మధ్య గొడవలు సృష్టించే పనిచేసి పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్న చరిత్ర హినులు దీన్ని ప్రజలు యూవకులు అర్ధం చేసుకొని బిజెపి తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్ట వాల్సిన భాద్యత మనామీద వుంది ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఎం బాల్ రాజ్ తాజా మాజీ సర్పంచి ఎం భాషయ్య.మాజీ వైస్ ఎంపిపి ఎం శ్రీమన్నారాయణ ఎం రాములు ,ఎన్ సత్తయ్య ఎం సత్తయ్య పి సత్యనారాయణ రామారావు కోటయ్య జె హన్మంతు జి శ్రీశైలం నవీన్ నందిశ్వర్ రామకృష్ణ సంజీవ ఏ యాదయ్య సత్తయ్య నర్సింహా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# కే టి ఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని భారీ ర్యాలీ...






- రైతులతో రాస్తారోకో నిర్వహించిన ఆదివాసీ నవనిర్మాణ సేన..
- రైతులు చనిపోతే కేటీఆర్ కు కన్నీళ్లు ఎందుకు రాలేదని ప్రశ్నించిన.. ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి..
- కలెక్టర్ జోలికి వస్తే BRS ని ఏజెన్సీ లో రెడ్ బుక్ లో పెడతాం అని హెచ్చరిక..
- కేటీఆర్ దిష్టి బొమ్మ దహనం..
- కలెక్టర్ చిత్ర పటానికి పాలాభిషేకం..

సికె న్యూస్ :బహుళ జాతి మొక్కజొన్న విత్తన కంపెనీల చేత మోస పోయి నష్టపోయిన రైతులకు ఐదు కోట్ల రూపాయలు నష్టపరిహారం ఇప్పిస్తే కలెక్టర్ ని పింక్ బుక్ లో పెడతావా అని కేటీఆర్ పైన ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసారు. ఏజెన్సీ ఆదివాసీ రైతులకు, ప్రజలకు న్యాయం చేసే అధికారుల పైన ఇలాంటి దుర్మార్గపు పనులకు ఒడి కడతారా.. అధికారం పోయినా మార్పు రాలేదా అని కొర్స నర్సింహా మూర్తి విమర్శించారు. కలెక్టర్ పైన అనుషిత వ్యాఖ్యలు చేసిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కల్వకుంట్ల కే టి ఆర్, గుదవర్తి నర్సింహా మూర్తి కి వ్యతిరేకం గా గురువారం ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో వెంకటాపురం మండల కేంద్రంలో రైతులు, ప్రజలు భారీ ర్యాలీ నిర్వహించి, గంట సేపు రోడ్డు పై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. రాజకీయ విమర్శలు అధికార ప్రతిపక్ష పార్టీల పైన చేసుకోండి మాకేం ఇబ్బంది లేదన్నారు. కానీ చేసే దివాకరా టి ఎస్ లాంటి అధికారుల పైన కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని సూచించారు. ప్రజలు అధికారం ఇస్తే అధికారుల పైన కక్ష కట్టడం దిక్కుమాలిన చర్య అన్నారు. బహుళ జాతి విత్తనోత్పత్తి కంపెనీలను అడ్డు పెట్టుకొని ఏజెన్సీ రైతులను ఆర్థికంగా దోపిడి చేస్తూ కోట్ల రూపాయలు సంపాదించి రైతుల ఆత్మహత్యలకు కారణం అయిన దళారీ మాటలు మీకు కన్నీళ్లు తెప్పించాయా అని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కే టి ఆర్ పైన కొర్స నర్సింహా మూర్తి మండిపడ్డారు. బహుళజాతి కంపెనీల మోసాలకు గురై ఆత్మహత్యలకు పాల్పడ్డ ఆదివాసీ రైతుల విషయం లో మీకు ఎందుకు కన్నీళ్లు రాలేదని ఆయన బిఆర్ పార్టీని, కే టి ఆర్ ని నిలదీశారు. గుదవర్తి నర్సిం మూర్తి ఏజెన్సీ రైతులను కోట్ల రూపాయలకు ముంచినందుకు కే టి ఆర్ అతని ముందు శిరస్సు వంచి నమస్కరించారా ప్రశ్నించారు. బాధ్యతా యుతమైన ప్రతిపక్ష పార్టీ హోదాలో ఉండి ప్రజల పక్షాన నిజాయితీ గా పని చేసిన ములుగు జిల్లా కలెక్టర్ దివాకరా టి ఎస్ పై ఇలాంటి దుర్మార్గమైన వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆయన హితువు పలికారు. జిల్లా కలెక్టర్ ప్రజల పక్షాన నిలబడే వ్యక్తి అని తెలియజేసారు. ఆదివాసీ గూడెల్లో పాఠశాలలు, వైద్య సదుపాయం లేకపోతె కంటైనర్ పాఠశాలలు, కంటైనర్ హెల్త్ సెంటర్స్ ఏర్పాటు చేసి విద్యా వైద్య సదుపాయాలు అందిస్తున్న కలెక్టర్ ని ఏదైనా చేయాలనీ చుస్తే ప్రజలు మరోసారి స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్తారని అన్నారు. ప్రజలు ఓడించినా ఇంకా మీకు బుద్ధి రాలేదా అని ఏద్దేవా చేసారు. అధికారం లో ఉన్నప్పుడు ఆదివాసీల పైన దమన కాండ కొనసాగించిన బి ఆర్ ఎస్ పార్టీ..అధికారం పోయినా ఆదివాసీల పైన అక్కసు పోలేదని అన్నారు. ఆదివాసీల పక్షాన పని చేసిన కలెక్టర్లు బి డి శర్మ, ఎస్ ఆర్ శంకరణ్, విపి గౌతమ్, ప్రవీణ్ ప్రకాష్, గిరిధర్ , యోగితా రానా, దివ్య దేవరాజన్ లను ప్రజలు గుండెల్లో పెట్టి చూసుకుంటున్నారని ఈ సందర్భంగా గుర్తు చేసారు. ములుగు జిల్లా కలెక్టర్ గా వచ్చిన దివాకరా టి ఎస్ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తున్నారని తెలిపారు. యావదు ఆస్తిని పార్టీకి దారదత్తం చేస్తానని అంటున్న ఆర్గనైజర్ మొక్కజొన్న రైతులకు నష్టపరిహారం కింద ఇస్తే బాగుంటుందని అన్నారు. 1/70 చట్టం వలస గిరిజనేతరులకు ఏజెన్సీ లో ఎటువంటి హక్కు ఇవ్వలేదని, వలస గిరిజనేతరులకు ఏజెన్సీ లో ఆస్తి హక్కు రద్దు అయిందని అన్నారు. ఆస్తి హక్కు రద్దు అయినప్పుడు కోట్ల రూపాయల ఆస్తులు ఎక్కడివి అని ఆయన ప్రశ్నించారు. ఎల్ టి ఆర్ చట్టాన్ని ఉల్లాంఘించి వందల ఎకరాల భూములు కబ్జా చేసి బి ఆర్ ఎస్ కు దార దత్తం చేస్తే ఆదివాసీలు ఊరుకోరని హెచ్చరించారు. రైతులకు న్యాయం జరగడానికి కలెక్టర్ దివాకరా టి ఎస్ తో పాటు వ్యవసాయ మంత్రి తుమ్మల, జాతీయ ఎస్టీ కమిషన్ జాటోత్ హుస్సేన్, రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, జిల్లా మంత్రి సీతక్క అని రైతులు తెలిపారు. కలెక్టర్ చిత్ర పటానికి రైతులు మహిళలు పాలాభిషేకం చేసారు. కేటీఆర్ దిష్టి బొమ్మ దహనం చేసారు. కే టి ఆర్ డౌన్, డౌన్ అని నినాదాలు చేసారు. కే టి ఆర్, గుదవర్తి నర్సింహా మూర్తి రైతులకు, కలెక్టర్ కు బహిరంగ క్షమాపణలు చెప్పాలని, గుదవర్తిని తక్షణమే పార్టీ నుండి బహిస్కరించాలని డిమాండ్ చేసారు. గుదవర్తి యావదస్తీ పైన ఆస్తుల పైన సమగ్ర విచారణ చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరినారు. జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్, మండల అధ్యక్షులు ముర్రం రాజేష్, వాజేడు మండల అధ్యక్షులు మోడెం నాగరాజు, వాసం నారాయణ, ఇసుక సహకార సంఘాల జిల్లా అధ్యక్షులు ముర్రం రామలక్ష్మి, నాయకులు పద్మ, చిలకమ్మా, సుశీల, అపర్ణ, కాక రాజు, ఇర్ప బాబు రైతులు, ఆదివాసీ ఇసుక సహకార సంఘాల మహిళలు, ప్రజలు యువత పాల్గొన్నారు..

# త్యాగాల చరిత్ర కమ్యూనిస్టులది..

రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్ సి కే న్యూస్ భారత స్వాతంత్ర ఉద్యమం నుండి మొదలుపెట్టి మొన్నటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం వరకు త్యాగాలకి సిద్ధపడటంలో కమ్యూనిస్టులదే మరువలేని చరిత్ర అని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర నాయకులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి, కామ్రేడ్ ముత్యాల యాది రెడ్డి అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా రావి నారాయణరెడ్డి భూ పోరాట కేంద్రంలో సిపిఐ అబ్దుల్లాపూర్మెట్ మండల సమితి ఆధ్వర్యంలో ముగింపు సభని ఏర్పాటు చేశారు. ఈ సభకి వీరు ముఖ్య అతిథులుగా హాజరై 60 ఫీట్ల ఎత్తు లో సిపిఐ జెండాని ఎగరవేసి,సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ.. తెల్ల దొరల నుండి భారతదేశానికి 1947 లో స్వాతంత్రం లభిస్తే హైదరాబాద్ సంస్థానం మాత్రం నిజాం పాలనలో వెట్టిచాకిరి చేస్తూ బానిసలుగా బతుకుతూ ఆత్మ గౌరవాన్ని చంపుకొని కనీసం మనుషులుగా గౌరవించని నిజాం పాలనలో విసిగిపోయిన తెలంగాణ ప్రజలు, రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మొకదుమ్ మొయినుద్దీన్ లాంటి వారు సాయుధ పోరాటానికి పిలుపునిచ్చి కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో పోరాటం చేసి నిజాం పాలన మెడలు వంచి భూస్వాములు అక్రమంగా గుంజుకున్నా పది లక్షల పైగా ఎకరాల భూమిని తిరిగి రైతులకు పంచి 3500 పైగా గ్రామాలని విముక్తి చేసిన చరిత్ర సాయుధ పోరాటానిదని అన్నారు. ఆ పోరాటం వల్లనే కూలి చేసే తల్లుల నుండి వ్యవసాయం చేసే రైతుల వరకు ప్రతి ఒక్కరు తుపాకులు పట్టి సాయుధ పోరాటం చేసి తమ ప్రాంతాన్ని విముక్తి ప్రాంతంగా ప్రకటించుకున్నారని గుర్తు చేసుకున్నారు. సాయుధ పోరాటం వల్లనే 1948 సెప్టెంబర్ 17 నాడు హైదరాబాద్ సంస్థానానికి మరీ ముఖ్యంగా తెలంగాణ ఉమ్మడి పది జిల్లాలకి స్వాతంత్రం లభించిందని తెలియజేశారు. కమ్యూనిస్టు పార్టీ పుట్టుక నుండి నేటి



వరకు భూమిలేని పేద ప్రజలకు భూములు పంచాలని పోరాటం చేస్తుందని,ఇండ్లు లేని నిరుపేదలకి ఇండ్ల కొరకు కృషి చేస్తుందని అన్నారు. కుంట్లూరు భూ పోరాట కేంద్రంలో గుడిసెలు వేసుకున్న నిరుపేదలందరికీ మౌలిక వసతులను ప్రభుత్వం వెంటనే కల్పించాలని, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ భూములు, భూదాన భూములు, బంజరు భూములు ఇలా అనేక రకాల భూములు ఖాళీగా ఉన్నాయని ఆ మిగులు భూములన్నిటిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భూమి లేని నిరుపేదలందరికీ పంచి పెట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం ముత్యాల యాది రెడ్డి మాట్లాడుతూ.. వందేళ్ళ తర్వాత కూడా కమ్యూనిస్టు పార్టీ భూముల కొరకే పోరాటం చేస్తుందని అది నిరంతరం పేద ప్రజల పక్షాన ఉంటుందని పీడిత వర్గాల వైపు దాని ప్రయాణం ఉంటుందని అన్నారు.తమ జీవితకాలమంతా పేద ప్రజల కోసమే పని చేసాం తప్ప ఎన్నడూ హత్యా రాజకీయాలను ప్రోత్సహించలేదని ఆందోజి రవీంద్ర చారి గారిపై తనపై కొంతమంది కుట్రపూరితంగా ఉద్దేశపూర్వకంగా చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ, చచ్చేంత వరకు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిరంతరం పేద ప్రజల సమస్యల పరిష్కారం కొరకు తమ పోరాటం ఉంటుందని వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇన్నేళ్ల స్వాతంత్ర భారతంలో ఉండటానికి ఇల్లు, కట్టుకోవడానికి బట్ట, తినడానికి, తిండి, చేసుకోవడానికి ఉపాధి, భూమిలేని ప్రజలు ఉన్నారంటే ఇంతకాలం దేశాన్ని పాలించిన పాలకులు పార్టీలు సిగ్గుపడాలని అన్నారు రావి నారాయణరెడ్డి భూ పోరాట కేంద్రంలో గుడిసెలు వేసుకున్న ఇండ్లు లేని పేదలందరికీ పట్టాలు ఇచ్చి పక్కా ఇండ్లను నిర్మించేంతవరకు తమ పోరాటం కొనసాగుతుందని పేదలందరికీ చేసుకోవడానికి భూములు కట్టుకోవడానికి ఇల్లు ఇలాంటి కనీస వసతులు సమకూరినప్పుడే అమరులకు నిజమైన నివాళులు అర్పించినట్టు అవుతుందని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి, పబ్బతి లక్ష్మణ్, అబ్దుల్లాపూర్మెట్ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర హరి సింగ్ నాయక్, ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, హయత్ నగర్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీదేవి, ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సామీడీ వంశీ వర్ధన్ రెడ్డి, మెట్టు సహాయ కార్యదర్శి కేతరాజు నరసింహ, సిపిఐ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు మాధవరెడ్డి, వేణుగోపాల చారి, నవనీత ఆమనగంటి వెంకన్న, గణేష్, శోభన్, దాసరి ప్రసాద్, పేరాల గోపి, మధు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# అండాశయాలకు తిత్తుల గండం

అండాశయ నీటితిత్తులు.. పాలీసిస్టిక్ ఓవరీ సింగ్రోమ్ (పీసీఓఎస్).. పేరేదైనా ఇప్పుడు ఎంతోమంది అమ్మాయిలను, యువతులను కలవర పెడుతున్న పెద్ద సమస్య ఇదే. అవాంఛిత రోమాలు, మొటిమల వంటి వాటితో ఇబ్బంది పెడుతోంది. దీన్ని తగ్గించుకోవటంలో చికిత్సల కన్నా జీవనశైలి మార్పే అన్నింటికన్నా ముఖ్యం. ఈ నేపథ్యంలో పీసీఓఎస్ అవగాహన మాసం సందర్భంగా ప్రత్యేక కథనం.

'మా అమ్మాయికి పీసీఓడీ ఉందండీ' - రుతుక్రమం సక్రమంగా రాని అమ్మాయిలను తల్లిదండ్రులు ఆసుపత్రికి తీసుకురాగానే డాక్టర్‌తో చెప్పే తొలి మాట ఇదే. ఇప్పుడీ ధోరణి రోజురోజుకీ ఎక్కువవుతోంది. ఆధునిక జీవనశైలి ఆజ్యం పోస్తున్నప్పటికీ ఇది కొత్త సమస్యేమీ కాదు. అమెరికా వైద్యులు ఎఫ్.స్టెయిన్, ఎల్.లెవెంథాల్ 1935లోనే దీన్ని వర్ణించారు. అవాంఛిత రోమాలు గలవారికి రుతుక్రమం సరిగా రాకపోవటం, గర్భం ధరించకపోవటం వంటి సమస్యలు తలెత్తుతున్నట్టు గుర్తించారు. వీరిలో అండాశయాలు లావుగా, బుడిపెలు బుడిపెలుగా ఉంటున్నట్టు.. వాటిని కత్తిరిస్తే సమస్యలు తగ్గుతున్నట్టూ గమనించారు. అప్పట్లో దీన్ని స్టెయిన్ లెవెంథాల్ సింగ్రోమ్ అనేవారు. తర్వాత పాలీసిస్టిక్ ఓవరీ డిసీజ్ (పీసీఓడీ) అని పిలుచుకోవటం మొదలెట్టారు. అయితే ఇందులో రకరకాల సమస్యలు తలెత్తుతుండటం వల్ల ఒక రుగ్మతగా.. పాలీసిస్టిక్ ఓవరీ సింగ్రోమ్‌గా పరిగణిస్తున్నారు. ఇది సంక్లిష్టమైంది. సరైన చికిత్స తీసుకోకపోతే తీవ్ర సమస్యలకూ దారితీస్తుంది. శారీరకంగానే కాదు, మానసికంగానూ ఇబ్బంది పెడుతుంది. అవాంఛిత రోమాలు, ఊబకాయం, సంతానలేమి వంటివి ఆందోళన, కుంగుబాటుకూ దారితీస్తాయి.

**అండం విడుదల కాకపోవటం (అనావ్యూలేషన్)**

నెలసరి సమయానికి కాకపోవటం, ఒకోసారి అసలే రాకపోవటం వల్ల పరిపక్వమైన అండాలు విడుదల కావు. దీంతో సంతానం కలగటంలో ఇబ్బందులు ఎదురవుతాయి.

సమస్యలను బట్టి లక్షణాలు

అవటానికి పీసీఓఎస్ అండాశయాలకు సంబంధించిందే అయినా శరీరమంతా ప్రభావం చూపుతుంది. ఇందులో ప్రధానంగా మూడు రకాల సమస్యలు తలెత్తుతుంటాయి. వీటిని బట్టి లక్షణాలు కనిపిస్తుంటాయి.

**మగ హార్మోన్లు పెరగటం (హైపర్‌ఆండ్రోజెనీమియా)**

టెస్టోస్టిరాన్ వంటి మగ హార్మోన్లు పెరగటం అవాంఛిత రోమాలకు దారితీస్తుంది. మీసం, గడ్డం, ఛాతీ భాగాల్లో వెంట్రుకలు మొలుస్తుంటాయి. ముఖం జిడ్డుగా మారి మొటిమలూ పుట్టుకొస్తాయి. కొందరికి తల మీద వెంట్రుకలు పలుచగా అవ్వచ్చు కూడా. మగ హార్మోన్లు పెరగటంతో ఆకలీ పెరుగుతుంది. దీంతో ఎక్కువెక్కువ తింటారు. బరువూ పెరుగుతుంది. పొట్టలోని అవయవాల చుట్టూరా కొవ్వు పేరుకోవటమూ మొదలవుతుంది. దీన్నుంచి పుట్టుకొచ్చే కొవ్వు ఆమ్లాలు కాలేయం పనితీరునూ దెబ్బతీస్తాయి. ఇన్సులిన్ సామర్థ్యమూ తగ్గుతుంది. కణాలు ఇన్సులిన్‌కు స్పందించకపోవటం (ఇన్సులిన్ నిరోధకత) వల్ల గ్లూకోజు కణాల్లోకి సరిగా వెళ్లదు. ఫలితంగా రక్తంలో గ్లూకోజు మోతాదులు పెరిగి, మధుమేహానికీ దారితీస్తుంది. చంకలు, గజ్జల వంటి భాగాల్లో చర్మం నల్లబడుతుంది. మరోవైపు ఇన్సులిన్ సరిపోవటం లేదని పాంక్రియాస్ ఇంకా ఎక్కువగా ఇన్సులిన్‌ను విడుదల చేస్తుంది. ఇది మగ హార్మోన్ల మోతాదులు మరింత పెరిగేలా చేస్తుంది కూడా.

**రుతుక్రమం అస్తవ్యస్తం (ఓలిగోమెనారియా)**

నెలసరి సక్రమంగా రావటంలో ఈస్ట్రోజన్ పాత్ర కీలకం. ఇది ఈస్ట్రియాల్, ఈస్ట్రడియాల్, ఈస్ట్రోన్ అని మూడు రూపాల్లో ఉంటుంది. ఇవి ఒక దాన్నుంచి మరో రూపంలోకి మారగలవు కూడా. గర్భిణులు మినహా మిగతావారిలో ఈస్ట్రడియాల్ ఉంటుంది. ఇది అండాశయాల నుంచే కాకుండా అడ్రినల్ గ్రంథి నుంచీ ఉత్పత్తి అవుతుంది. ఒంట్లోని కొవ్వు నుంచి ఈస్ట్రోన్ తయారవుతుంది. ఇది ఎక్కువైతే రుతుక్రమం రూపంలో బయటకు వచ్చే గర్భాశయం లోపలి పొర మందంగా ఏర్పడుతుంది. దీనికి రక్తసరఫరా సరిపోక కొద్దికొద్దిగా కొన్ని రోజుల పాటు బయటకు వస్తుంది. అందువల్ల వీరికి రెండు, మూడు నెలలకు గానీ బహిష్టు రాదు. వచ్చినా కొద్దిగానే రావొచ్చు. కొందరికి ఉన్నట్టుండి పెద్దమొత్తంలో రుతుస్రావం కావొచ్చు. కాలేయం పనితీరు దెబ్బతినటమూ దీనికి కారణం కావొచ్చు. కాలేయం నుంచి ఉత్పత్తయ్యే ఎస్‌హెచ్‌బీజీ అనే గ్లైకోప్రొటీన్ లైంగిక హార్మోన్లకు అంటుకొని, రక్తంలో వాటి మోతాదులను నియంత్రిస్తుంది. పీసీఓఎస్‌లో ఈ ప్రొటీన్ తగ్గటం వల్ల ఈస్ట్రోజన్ ఎక్కువగా విడుదలవుతుంది. దీంతో గర్భాశయం లోపలి పొర దెబ్బతిని రెండు, మూడు నెలలకోసారి రుతుక్రమం వస్తుంది. కొన్నిసార్లు అదీ రాదు.

**మెదడు-అండాశయ సంబంధం అస్తవ్యస్తంతో**

పీసీఓఎస్‌లో మెదడు, అండాశయాల్లో ఏర్పడే హార్మోన్లు.. వీటి మధ్య సంబంధాలు కీలకపాత్ర పోషిస్తాయి. సాధారణంగా మెదడులోని హైపోథలమస్ నుంచి విడుదలయ్యే గొనడోట్రోఫిన్ రిలీజింగ్ హార్మోన్ పీయూషగ్రంథిని ప్రేరేపించి, ఫాలికల్ స్టిమ్యులేటింగ్ హార్మోన్ ఉత్పత్తయ్యేలా చేస్తుంది. ఇది అండాశయాలను ఉత్తేజితం చేయటం వల్ల ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్ హార్మోన్లు తయారవుతాయి. ఈస్ట్రోజన్ ఒక స్థాయికి చేరుకోగానే పీయూషగ్రంథి ల్యూటినైజింగ్ హార్మోన్‌ను ఉత్పత్తి చేసి, అండం విడుదలను ప్రేరేపిస్తుంది. వీటి మధ్య (హెచ్‌పీఓ యాక్సిస్) సంబంధం అస్తవ్యస్తం కావటమే తిత్తులకు దారితీస్తుంది. ఈస్ట్రోజన్ మరీ ఎక్కువగా ఉత్పత్తి అయితే హార్మోన్ల సమాచార వ్యవస్థ కుంటుపడుతుంది. ల్యూటినైజింగ్ హార్మోన్ పెరగటం వల్ల టెస్టోస్టిరాన్ వంటి మగ హార్మోన్ల మోతాదులూ ఎక్కువవుతాయి. ఇవి అండాశయాల్లో అండాలు పరిపక్వం, విడుదల కావటాన్ని అడ్డుకుంటాయి. ఈ పరిపక్వం కాని అండాలతో అండాశయాలు పెద్దగా అవుతాయి. అవి బుడిపెలు బుడిపెలుగా.. తిత్తుల మాదిరిగా కనిపిస్తాయి.

**ఎందుకొస్తుంది?**

అండాశయ తిత్తులు రావటానికి కచ్చితమైన కారణమేంటన్నది తెలియదు. ఇందులో జన్యువులు పాలు పంచుకుంటున్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి. తల్లికి ఉంటే బిడ్డకు రావొచ్చు. అక్కకు ఉంటే చెల్లికి రావొచ్చు. అయితే కేవలం జన్యువులే కారణం కాదు. జంక్‌ఫుడ్ ఎక్కువగా తినటం, వ్యాయామం చేయకపోవటం శారీరక శ్రమ తగ్గటం, ఊబకాయం, మానసిక ఒత్తిడి పెరగటం, స్మార్ట్‌ఫోన్ల వాడకం, బయటి తిండి తినటం వంటి ఇతర అంశాలు తోడైనప్పుడే (ఎపీజెనటిక్) సమస్యకు దారితీస్తుంది. వీటిల్లో అన్నింటికన్నా ముఖ్యమైంది ఊబకాయమే. త్వరగా రజస్వల అయ్యే అమ్మాయిలకూ పీసీఓఎస్ వచ్చే అవకాశం ఎక్కువ.

తల్లికి పీసీఓఎస్ ఉంటే దాని ప్రభావం పుట్టే మగపిల్లల మీదా పడుతోందని ఇప్పుడిప్పుడే గుర్తిస్తున్నారు. వీరిలో ముందస్తు మధుమేహం, బొజ్జ వంటి వాటితో ముడిపడిన జీవక్రియ రుగ్మతకు కారణమిదేనని భావిస్తున్నారు.

**నిర్ధారణ ఇలా**

చాలావరకూ లక్షణాలను బట్టే తిత్తుల సమస్యను అంచనా వేస్తారు. రక్త పరీక్షలతో హార్మోన్లు, గ్లూకోజు మోతాదులు గుర్తిస్తారు. అయితే థైరాయిడ్ జబ్బు, ప్రొలాక్టిన్ హార్మోన్ పెరగటం, అండాశయాల్లో మగ హార్మోన్లను ఉత్పత్తి చేసే కణితులు సైతం నీటితిత్తులకు దారితీయొచ్చు. అందువల్ల ఇవి ఉన్నాయేమో చూడటం ముఖ్యం. ఇవేవీ లేకపోతే పీసీఓఎస్‌గా నిర్ధారిస్తారు. అల్ట్రాసౌండ్ స్కాన్‌లో సమస్య స్పష్టంగా బయటపడుతుంది.

18 ఏళ్లు దాటాకే: అమ్మాయిలు రజస్వల అయ్యాక 18 ఏళ్లు వచ్చేంతవరకూ పీసీఓఎస్ సమస్య ఉందని చెప్పటం సరికాదు. హైపోథలమస్-పిట్యుటరీ-ఓవరీ యాక్సిస్ పరిపక్వం కావటానికి కొన్నేళ్లు పడుతుంది. పైగా రుతుక్రమం ఆరంభమయ్యే సమయలోనే ఎదుగుదల వేగంగా సాగుతుంది. ఇందుకు ఇన్సులిన్ నిరోధకత తప్పనిసరి. వీరికి అండం సరిగా విడుదల కాదు కూడా. అందువల్ల స్కాన్ పరీక్షలో తిత్తులు కనిపించినా 14, 15 ఏళ్ల పిల్లలకు సమస్య ఉందని చెప్పకూడదు. దీన్ని మల్టీ సిస్టిక్ ఓవరీస్‌గానే భావించాలి. ఇది జబ్బు కాదు.

**చికిత్స- సమస్యలను బట్టి**

పీసీఓఎస్‌లో ఆయా ఇబ్బందులు, సమస్యలను బట్టి చికిత్స ఆధారపడి ఉంటుంది. కాస్త చిన్నవయసు వారికైతే నెలసరి సక్రమంగా రావటానికి హార్మోన్ మాత్రలు అవసరమవుతాయి. గర్భసంచి లోపలి పొర మందమైతే కొన్నిసార్లు క్యాన్సర్‌కూ దారితీయొచ్చు. అందువల్ల ప్రతి నెలా బహిష్టు వచ్చేలా హార్మోన్లు ఇవ్వటం చాలా ముఖ్యం. కానీ మనదగ్గర హార్మోన్ మాత్రలతో దుష్ప్రభావాలు వస్తాయేమో, మున్ముందు పిల్లలు పుట్టరేమోనని కొందరు భయపడుతుంటారు. ఇది నిజం కాదు. నెల నెలా రుతుక్రమం వచ్చేలా చూసుకుంటే అండాలు చెడిపోకుండా చూసుకోవచ్చు. లేకపోతే అండాలు లోపలే పాడవుతూ వస్తాయి. దీంతో అండాశయ, గర్భసంచి క్యాన్సర్ల ముప్పు పెరుగుతుంది.

కొందరికి మగ హార్మోన్ల ప్రభావాన్ని నిలువరించే మందులు అవసరమవుతాయి. ఇవి కొత్త రోమాలు మొలవకుండా నిలువరిస్తాయి. కాకపోతే అంతకుముందున్నవి అలాగే ఉంటాయి. అందువల్ల చర్మ నిపుణులను సంప్రదించి ఎలక్ట్రాలసిస్ వంటి ప్రక్రియలు చేయించుకోవాలి.

మధుమేహం, అధిక రక్తపోటు వంటి సమస్యలుంటే వాటికి చికిత్స అవసరమవుతుంది.

**ఇతర జబ్బుల ముప్పు**

అండాశయ తిత్తులు జీవితాంత సమస్య. దీంతో సంతానం కలగకపోవటం ఒకటైతే గర్భం ధరించినా అధిక రక్తపోటు, గర్భిణి మధుమేహం, నెలలు నిండక ముందే కాన్పు అవటం వంటి సమస్యలూ తలెత్తొచ్చు. నెలసరి నిలిచాకా పీసీఓఎస్ కొనసాగొచ్చు. వీరికి అధిక రక్తపోటు, మధుమేహం వచ్చే అవకాశమూ ఎక్కువే. కాస్త ఆలస్యంగా ముట్లుడుగటం వల్ల ఎండోమెట్రియల్ క్యాన్సర్ ముప్పు అధికమే.

**జీవనశైలి మార్పే ముఖ్యం**

పీసీఓఎస్ అన్ని వయసుల వారికీ ఇబ్బందే. దీనికి మందుల కన్నా జీవన శైలి మార్పే అన్నింటికన్నా ప్రధానం. పొట్టలో కొవ్వు, బరువు తగ్గితే అన్ని సమస్యలూ తగ్గుతాయి. ఆహార నియమాలతో 75%, వ్యాయామంతో 25% బరువు తగ్గుతుంది. అందువల్ల ఈ రెండూ కలిపి పాటించాలి. వీటిని మానేస్తే మళ్లీ బరువు పెరిగే ప్రమాదముంది.

# కండలు సరే..కిడ్నీలు భద్రం





శరీర సౌష్ఠవాన్ని, సామర్థ్యాన్ని మెరుగు పరచుకోవాలని ఎవరికి ఉండదు? మంచి బలంతో అందంగా, ఆకర్షణీయంగా కనిపిస్తే కలిగే ఆత్మ విశ్వాసమే వేరు. అందుకే చాలామంది ఇప్పుడు జిమ్‌ల మీద ఆసక్తి చూపుతున్నారు. కసరత్తులతో కండలు పెంచుకోవటానికి ప్రయత్నిస్తున్నారు. కాకపోతే కొందరు.. ముఖ్యంగా యువత కృత్రిమంగా, అసహజ పద్ధతులతో అతి వేగంగా కండలు పొంగించుకోవాలని తాపత్రయ పడటమే చిక్కులు తెచ్చిపెడుతోంది. ప్రొటీన్ పొడులు, ప్రొటీన్ మిల్క్‌షేక్‌లు, క్రియాటిన్, అనబాలిక్ స్టెరాయిడ్లు, నొప్పి మందుల వాడకం పెద్ద నష్టమే కలిగిస్తోంది. రక్తాన్ని శుద్ధి చేసి, శరీరాన్ని పరిశుభ్రంగా ఉంచే కిడ్నీల మీద ఇవి అదనపు భారాన్ని పడేస్తున్నాయి. చివరికి కిడ్నీలు దెబ్బతినే పరిస్థితికీ దారితీస్తుండటం ఆందోళనకరం.

అతడి వయసు 25. ఆరేళ్లుగా జిమ్‌కు వెళ్తున్నాడు. కండలు పెద్దగా పెరగటానికి క్రియాటిన్, ప్రొటీన్ పొడి తీసుకోవాలని అక్కడి ట్రెయినర్ సూచించాడు. నిజమే కాబోలని వాడటం మొదలెట్టాడు. ఒకరోజు కళ్లు తిరగటం, అలసటగా అనిపించింది. పెద్దగా పట్టించుకోలేదు. మళ్లీ మళ్లీ ఇబ్బంది పడుతుండటంతో తల్లిదండ్రులు ఆసుపత్రికి తీసుకెళ్లారు. రక్తంలో క్రియాటినిన్ మోతాదు పెరగటంతో రెండుసార్లు డయాలసిస్ చేయాల్సి వచ్చింది. అదృష్టం కొద్దీ కిడ్నీ పాడవలేదు. కానీ కిడ్నీ నుంచి చిన్న ముక్కను తీసి పరీక్షిస్తే- రక్తాన్ని వడపోసే కిడ్నీల్లోని భాగాలు చాలావరకూ దెబ్బతిన్నట్టు, మూసుకుపోయినట్టు తేలింది. ఒకవేళ ఆసుపత్రికి రావటం కొద్దిరోజులు ఆలస్యమైనట్టయితే కిడ్నీ కోలుకోలేనంతగా దెబ్బతినేదే. అతిగా క్రియాటిన్, ప్రొటీన్ వాడకం వల్ల తలెత్తే అనర్థాలకు ఇదొక ఉదాహరణ. త్వరగా కండరాలను పెంచుకోవాలనే ఆశతో ఇలాంటి అనుచిత పద్ధతులను పాటించే ధోరణి యువతలో ఇటీవల పెరిగిపోతోంది. ఎంతోమంది అనబాలిక్ స్టెరాయిడ్లు, నొప్పి మాత్రలనూ వాడుతున్నారు. ఇవన్నీ కిడ్నీలను దెబ్బతీసే ప్రమాదముండటం గమనార్హం. జిమ్‌లో వ్యాయామాలు చేయటం మంచిదే అయినా జాగ్రత్తగా ఉండటమూ ముఖ్యమేనన్న సంగతి మరవరాదు.

**క్రియాటిన్ కీలక అవయవాలకు చేటు**

శరీరంలోని చాలా కండరాల్లో క్రియాటిన్ ఉంటుంది. ఇది పనులు, వ్యాయామం చేస్తున్నప్పుడు కండరాలకు నిరంతరం శక్తి అందిస్తుంది. కండరాలు పుంజుకోవటానికి, త్వరగా కోలుకోవటానికీ తోడ్పడుతుంది. అందుకే జిమ్‌లకు వెళ్లేవారు ఎక్కువసేపు వ్యాయామం చేయటానికి, కండర పుష్టి కోసం పొడులు, మాత్రలు, చాక్లెట్ల రూపంలో అదనంగా వాడుతుంటారు. క్రియాటిన్ పదార్థం ఒక స్థాయి వరకూ పెద్దగా హాని చేయదు. కానీ పెద్దమొత్తంలో తీసుకుంటే మాత్రం మెదడు, కిడ్నీల వంటి కీలక అవయవాల మీద విపరీత ప్రభావం చూపుతుంది. క్రియాటిన్ విచ్ఛిన్నమయ్యే క్రమంలో క్రియాటినిన్ అనే వ్యర్థ పదార్థంగా మారుతుంది. ఇది రక్తంలో కలిసి కిడ్నీలకు చేరుకుంటుంది. దీన్ని వడగట్టటానికి కిడ్నీలు ఎక్కువ కష్టపడి పనిచేయాల్సి వస్తుంది. దీంతో కిడ్నీలు అలసిపోయి, దెబ్బతినే ప్రమాదముంది. కిడ్నీలు సరిగా వడగట్టకపోతే రక్తంలో క్రియాటినిన్ మోతాదులు పెరుగుతాయి. సాధారణంగా ఇది 0.7 నుంచి 1.2 ఎంజీ/డీఎల్ వరకూ ఉండొచ్చు. అంతకన్నా మించితే కిడ్నీ దెబ్బతింటోందనే అర్థం. పొడులు, చాక్లెట్ల రూపంలో క్రియాటిన్ తీసుకునే కొందరిలో క్రియాటినిన్ మోతాదులు 25 ఎంజీ/డీఎల్ వరకూ ఉంటుండటం.. వీరికి తాత్కాలికంగా డయాలసిస్ చేయాల్సిన అవసరమూ ఏర్పడుతుండటం గమనార్హం.

**ప్రొటీన్ కిడ్నీల మీద అదనపు భారం**

జిమ్‌లకు వెళ్లేవారిలో చాలామంది వే ప్రొటీన్‌ను తీసుకోవటం ఎక్కువైంది. ఇదిప్పుడు అన్నిచోట్లా తేలికగా అందుబాటులో ఉంటోంది. ప్రొటీన్ కండరాలు పుంజుకోవటానికి తోడ్పడే మాట నిజమే అయినా అనవసరంగా, అతిగా వాడటం హానికరంగా పరిణమిస్తుంది. సాధారణంగా రోజుకు ఒక కిలో శరీర బరువుకు 0.8 గ్రాముల ప్రొటీన్ అవసరం. జిమ్‌కు వెళ్లేవారు తెలిసో తెలియకో 1.5 నుంచి 2 గ్రాముల వరకూ తీసుకుంటుంటారు. 5 గ్రాముల వరకూ తీసుకునేవారు లేకపోలేదు. ఇది చాలా ప్రమాదకరం. ప్రొటీన్ విచ్ఛిన్నమైనప్పుడు పుట్టుకొచ్చే యూరిక్ ఆమ్లం వంటి వ్యర్థాలను వడపోయటానికి, బయటకు పంపటానికి కిడ్నీలు ఎక్కువ శ్రమించాల్సి వస్తుంది. అప్పటికే ఊబకాయం గలవారికి, మాంసాహారులకైతే ప్రొటీన్ పొడులు మరింత చేటు చేస్తాయి. కొందరికి తక్కువ బరువుతో పుట్టటం వంటి కారణాలతో చిన్నప్పటి నుంచే కిడ్నీల్లో రక్తాన్ని వడగట్టే భాగాల సంఖ్య తక్కువగా ఉండొచ్చు. దీంతో రక్తం వడపోత ప్రక్రియ కూడా మందగిస్తుంది. కిడ్నీ పనితీరు బాగా తగ్గిపోయేంత వరకూ పైకి ఎలాంటి లక్షణాలూ కనిపించవు. అంతా బాగానే ఉందనుకుంటారు. ఇలాంటివారు తెలిసో తెలియకో అదనంగా ప్రొటీన్ పొడుల వంటివి తీసుకుంటే కిడ్నీల మీద మరింత భారం పెరుగుతుంది. క్రమంగా దెబ్బతినే ప్రమాదముంది. వీరికి మూత్రంలో సుద్ద (అల్బుమిన్) పడుతుంది కూడా. కొన్నిసార్లు ప్రొటీన్ పొడుల్లో భార లోహాలూ ఉండొచ్చు. ఇవీ దీర్ఘకాల కిడ్నీ జబ్బుకు దారితీసే ప్రమాదమూ ఉంది.

**నొప్పి మాత్రలు ఏవైనా నష్టమే**

జిమ్‌లకు వెళ్లి కఠినమైన వ్యాయామాలు చేసేవారు తరచూ నొప్పులను తగ్గించే మాత్రలు వేసుకుంటుంటారు. దీంతో మరింత ఎక్కువగా వ్యాయామాలు చేస్తుంటారు. అసలు విషయం ఏంటంటే- నొప్పి మందులేవైనా కిడ్నీలకు చేటు చేయటం. ట్రెమడాల్ వంటి కొన్ని సురక్షితమైన మందులున్నప్పటికీ ఇవి గుండె సమస్యలకు దారితీయొచ్చు. కొందరికి వీటితో వెంటనే వాంతులవుతుంటాయి కూడా. డైక్లోఫెనాక్, ఐబూప్రొఫెన్ వంటి ఎన్ఎస్ఏఐడీ రకం నొప్పి మందులను చీటికీ మాటికీ వేసుకుంటే కిడ్నీలు దెబ్బతినొచ్చు. ఇవి కిడ్నీలకు రక్త సరఫరా తగ్గేలా చేయటం ద్వారా వడపోత ప్రక్రియను అస్తవ్యస్తం చేస్తాయి. రక్తంలో సోడియం, నీరు పేరుకునేలా చేస్తాయి కూడా. అందుకే నొప్పి మాత్రలు వేసుకోగానే ఉబ్బినట్టుగా కనిపిస్తారు. కొందరు దీన్ని బరువు పెరిగినట్టుగానూ పొరపడుతుంటారు.

**అనబాలిక్ స్టెరాయిడ్లు రక్తనాళాలకు దెబ్బ**

స్టెరాయిడ్లు ఒక్క కండరాలు పెరగటానికే కాదు, రకరకాల పనుల్లో పాలు పంచుకుంటాయి. చాలా జబ్బుల చికిత్సల్లో స్టెరాయిడ్లు వాడుతుంటారు. వీటిల్లో ఒకరకం అనబాలిక్ స్టెరాయిడ్లు. ఇవి కండరాలు, బరువు, రక్త పరిమాణం పెంచటం వంటి మంచి పనులూ చేస్తాయి. అలాగని దీర్ఘకాలంగా, అనవసరంగా వాడితే రక్తనాళాల లోపలి పైపొర దెబ్బతింటుంది. దీంతో రక్తపోటు పెరగటం, కిడ్నీలు దెబ్బతినటం వంటి ఇబ్బందులు తలెత్తుతాయి. కిడ్నీలను లోపలి నుంచి చూస్తే రక్త గుచ్ఛం మాదిరిగా ఉంటాయి. అందువల్ల రక్తనాళాలను ప్రభావితం చేసే, దెబ్బతీసే ఏ జబ్బయినా వడపోత సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. అనబాలిక్ స్టెరాయిడ్లతో గుండె కండరం మెత్తగా, బలహీనంగా అవటం మరో సమస్య. దీంతో గుండె రక్తాన్ని సరిగా పంప్ చేయలేదు. ఫలితంగా కిడ్నీల్లో వడపోత ప్రక్రియ కూడా మందగిస్తుంది. స్టెరాయిడ్లు రక్తంలో సోడియం, నీటి మోతాదు పెరిగేలా చేస్తాయి కూడా. దీంతో ఒళ్లంతా ఉబ్బినట్టు అవుతుంది. దీన్ని కొందరు బలంగానూ భావిస్తుంటారు. బరువు పెరిగామని అనుకుంటుంటారు. ఇది నిజం కాదు. కిడ్నీలు, గుండె పనితీరు మందగించటమే కారణమని తెలుసుకోవాలి.

**ఈ జాగ్రత్తలు తీసుకోవాలి**

వీలైనంతవరకూ ఆహారం ద్వారానే నాణ్యమైన ప్రొటీన్ లభించేలా చూసుకోవాలి. మాంసాహారంతో లభించే ప్రొటీన్‌తోనే కండలు పెరుగుతాయని అనుకోవటం అపోహ. శాకాహార ప్రొటీన్ కూడా కండర పుష్టికి తోడ్పడుతుంది. చిక్కుడు జాతి కూరగాయలు, పప్పులు, పాలు, పెరుగు వంటి వాటితో ప్రొటీన్ బాగా లభిస్తుంది. నిజానికి వే ప్రొటీన్ పొడి పన్నీరు తయారీలో మిగిలిన ద్రవం నుంచే తయారు చేస్తారు.

క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. కండర పుష్టికి ఇదే కీలకం. కానీ ఏవేవో పొడులు, మాత్రలు తీసుకుంటేనే కండలు పెరుగుతాయని అనుకోవద్దు. వీటితో కండ వృద్ధి చెందినా అది తాత్కాలికమేనని తెలుసుకోవాలి.

ప్రొటీన్ పొడులు, అనబాలిక్ స్టెరాయిడ్ల వంటివి తప్పనిసరిగా వాడాల్సిన పరిస్థితుల్లో విధిగా డాక్టర్‌ను సంప్రదించి నిర్ణయం తీసుకోవాలి. తగు పరీక్షలు చేయించుకొని, శారీరకంగా బలంగా ఉన్నట్టు తేలితే వీటిని వాడుకోవచ్చు.

శరీర సామర్థ్యాన్ని గమనించకుండా ఒక స్థాయిని మించి, గంటల తరబడీ వ్యాయామం చేయటం మంచిది కాదు. హఠాత్తుగా గుండెపోటు రావటానికి ఇదీ ఒక కారణమేనని గుర్తించాలి.

బాగా ఎండగా, వేడిగా ఉన్న చోట్ల వ్యాయామాలు చేయొద్దు.

వ్యాయామాలు చేస్తున్నప్పుడు మధ్యమధ్యలో నీళ్లు కూడా తాగాలి. కేవలం ప్రొటీన్ మిల్క్ షేక్స్‌తోనే శక్తి లభిస్తుందని అనుకోవద్దు. నీటితో లభించే శక్తి, ఉత్సాహం మరే పానీయంతోనూ రాదు.

పొటాషియం లోపం గలవారు అరటి, ఖర్జూరం వంటి పండ్లు తినటం మంచిది.

**ఇవీ ప్రమాద హెచ్చరికలు**

కళ్లు తిప్పినట్టు, తల తేలిపోతున్నట్టు అనిపించటం.
త్వరగా అలసిపోవటం, నిస్సత్తువ, నీరసం.
మూత్రం అంతగా రాకపోవటం.
పాదాలు, చీలమండలు, ముఖం, చేతులు ఉబ్బటం.
రాత్రిపూట తరచూ మూత్రానికి వెళ్లాల్సి రావటం.

**ఇలాంటి లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం అశ్రద్ధ చేయరాదు.**

**వీరు వాడొద్దు**

మధుమేహం, అధిక రక్తపోటు సమస్యలు గలవారు.
నెలలు నిండక ముందే పుట్టినవారు, పుట్టుకతో తక్కువ బరువుతో ఉన్నవారు.
పొగ తాగే అలవాటు గలవారు.
ఊబకాయం గలవారు.
ఇలాంటివారు తక్కువ కాలంలో కండలు, బరువు పెరగటానికి క్రియాటిన్, ప్రొటీన్ వాడకపోవటమే మంచిది.

# కాటుక కళ్ళతో కవ్విస్తున్న శ్రీలీల!

కొన్ని కొన్ని సార్లు హీరోయిన్లను చూస్తూ ఉంటే స్వర్గంలో ఉండే దేవకన్యలు ఇలాగే ఉంటారా అనిపిస్తుంది. ఎందుకంటే అంత అందంగా తయారవుతారు.. అచ్చం ఇప్పుడు శ్రీలీలను చూస్తే కూడా అలాంటి ఫీలింగే వస్తోంది. నల్లటి చీరలో శ్రీలీల ఆ బాపు బొమ్మే దిగి వచ్చినట్టు కనిపిస్తోంది. ఆ నల్లటి చీరలో.. కాటుక కళ్ళతో చూపరులను కవ్విస్తోంది. విరబూసిన జుట్టుతో మరోసారి అందరి దృష్టిని ఆకట్టుకుంది. చాలామంది హీరోయిన్లు సినిమాల్లో అవకాశాల కోసం సోషల్ మీడియాలో ఫాలోవర్స్ ని పెంచుకోవడం కోసం తమ ఇంస్టాగ్రామ్ ఖాతా ద్వారా హాట్ హాట్ ఫొటోస్ ని షేర్ చేస్తూ ఉంటారు. అలా తాజాగా శ్రీలీల పోస్ట్ చేసిన ఫోటోలు మాత్రం కుర్రకారుకి పిచ్చెక్కిస్తున్నాయి.. నల్లటి చీరలో తెల్లటి చందమామలా మెరిసిపోతున్న శ్రీలీల ఫోటోలు చూసి చాలామంది నెటిజన్లలో కవిత్వం పొంగిపోతుంది. శ్రీలీల ఫోటోలకి ఒక్కొక్కరు ఒక్కోరకంగా కామెంట్లు పెడుతున్నారు.. నల్లటి ఆకాశంలో తెల్లటి చందమామ లాగా నల్లటి చీర కట్టుకున్న చందమామ లాంటి శ్రీ లీల ఎంత అందంగా ఉందో అంటూ కవితల లాంటి కామెంట్లతో శ్రీలీల అందాన్ని తెగ పొగిడేస్తున్నారు.. అలా శ్రీలీల ఈ మధ్యకాలంలో చీరలో ఉన్న ఫొటోస్ ని ఎక్కువ షేర్ చేస్తోంది. రీసెంట్ గానే పెళ్లి చూపులకు రెడీ అయ్యే పెళ్లికూతురు లాగా చీర కట్టుకొని ముద్దుగా ముస్తాబయ్యి ఫొటోస్ షేర్ చేసింది.తాజాగా నల్లటి చీరలో చందమామ లాగా మెరిసిపోతున్న శ్రీలీలను చూసి ఆ అందమే అసూయ పడేలా ఉంది అంటూ ఆమె అభిమానులు తెగ మురిసిపోతున్నారు..

ఇక శ్రీలీల సినిమాల విషయానికి వస్తే.. టాలీవుడ్లోకి పెళ్లి సంద%ణ% మూవీతో వచ్చింది. అయితే సినిమా ఓ మోస్తారు హిట్ అయినప్పటికీ అందులో నటించిన శ్రీలీల యాక్టింగ్ మాత్రం అందరి హృదయాల్లో పాతుకు పోయింది. అలా ధమాకా సినిమా నుండి తన హవా కొనసాగిస్తోంది . ఇప్పటివరకు శ్రీలీల నటించిన సినిమాల్లో హిట్స్ తక్కువ.. ఫ్లాప్స్ ఎక్కువగా ఉన్నప్పటికీ ఈ ముద్దుగుమ్మకి వరుస ఆఫర్స్ వస్తున్నాయంటే ఆమె క్రేజ్ ఎలాంటిదో చెప్పుకోనక్కర్లేదు. శ్రీలీల చేతిలో ప్రస్తుతం హిందీ సినిమాలతో పాటు తెలుగు, తమిళ సినిమాలు కూడా ఉన్నాయి. అలా శ్రీలీల రవితేజతో కలిసిన నటించిన 'మాస్ జాతర' మూవీ షూటింగ్ పూర్తయి విడుదలకు సిద్ధంగా ఉంది. ఆగస్టులోనే విడుదలవ్వాల్సిన ఈ సినిమా అక్టోబర్ 31కి వాయిదా పడింది.

అంతేకాకుండా పవన్ కళ్యాణ్ తో ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో నటిస్తోంది.అలాగే బాలీవుడ్ లో కార్తిక్ ఆర్యన్ తో కలిసి మ్యూజికల్ రొమాంటిక్ డ్రామా జానర్ లో ఓ సినిమా చేస్తోంది. బాలీవుడ్ లో ఇబ్రహీం అలీఖాన్ తో కూడా ఓ సినిమా చేస్తున్నట్టు రూమర్స్ వినిపిస్తున్నాయి. తమిళంలో సుధా కొంగర డైరెక్షన్లో శివ కార్తికేయన్ నటించబోయే పరాశక్తి మూవీలో కూడా శ్రీలీల హీరోయిన్ గా ఫిక్స్ అయినట్టు వార్తలు వినిపిస్తున్నాయి.అలా చేతినిండా సినిమాలతో బిజీ బిజీగా గడుపుతూనే టైం దొరికినప్పుడల్లా ఇలా ఫోటోలకు ఫోజులిస్తూ కుర్రకారు మది దోచుకుంటోంది.





## పాయల్ రాజ్‌పుత్ షేర్ చేసే ప్రతి ఫ్రేమ్‌లో చాలా అందంగా కనిపిస్తుంది



## రుహాని శర్మ: గులాబీ రంగులో వికసించే సొగసు



# డైరెక్టర్ కి కూడా పట్టు ఉంటేనే సాధ్యం!

చిత్ర పరిశ్రమలో గీత రయితల ప్రత్యేకత గురించి చెప్పాల్సిన పనిలేదు. ఎంతో మంది గొప్ప సాహిత్య రచయితలు తెలుగు పరిశ్రమకు సేవలందిస్తున్నారు. సంగీతంలో వారి పాత్ర అత్యంత కీలకమైంది. గొప్ప సంగీతం రావాలంటే? పాట కూడా అంతే కీలకం. అలాంటప్పుడే సినిమాలో పాటలు మ్యూజికల్ గా మంచి విజయం సాధిస్తుంటాయి. అందుకే దర్శకుడు తన అభిరుచికి తగ్గట్టు గీత రచయితల్ని ఎంచుకుం టారు. పాటల రచయితల మధ్య కూడా మంచి పోటీ కనిపిస్తుంది. ఎంతో మంది రచయితలు ఉండటంతో? ఎవరు ఫాంలో ఉంటే అవకాశాలు కూడా వారికే అన్నట్లు పరిశ్రమ కల్పిస్తుంది. అలాంటి వారిలో అనంత శ్రీరామ్ కూడా ఒకరు. ఇప్పటి వరకూ ఎన్నో సినిమాలకు పాట కట్టారు. తనదైన కలంతో ఎన్న గొప్ప గొప్ప పాటలు రాసారు. తాజాగా ఇండస్ట్రీలో ఆయన అనుభవం... పాట విషయంలో డైరెక్టర్ ప్రాధాన్యత ఎలా ఉండాలన్నది చెప్పే ప్రయత్నం చేసారు. %-%నేను సినిమాల్లోకి వచ్చి కొన్ని మంచి పాటలు రాస్తున్నా? దర్శక, నిర్మాతలకు నేను ఎవరో తెలియడానికి ఆరేళ్లు సమయం పట్టిందన్నారు. ప్రేమ పాటలతో పాటు మాస్ పాటలు కూడా రాసి హిట్లు ఇచ్చానన్నారు. కానీ అందరూ ప్రేమ పాటలు బాగా రాస్తానని అందరూ అలాంటి పాటలే ఇచ్చేవారన్నారు. ఆ తర్వాత తానే లవ్ పాటలు రాయడం మానేసానని, మాస్ సాంగ్స్ పైనే దృష్టి పెట్టి పనిచేసినట్లు తెలిపారు. దాదాపు 1500 పాటలు రాసిన తర్వాత 19 ఏళ్ల కెరీర్ తర్వాత తాను అనుకున్న స్థాయికి చేరినట్లు తెలిపారు. మంచి పాట రావాలంటే కొత్త పదాలతోనే అది సాధ్యమవుతుందన్నారు. ఈ విషయంలో డైరెక్టర్ ఇన్వాల్వ్ మెంట్ కూడా ఎంతో కీలకం అన్నారు. సాహిత్యంపై కాస్తో కూస్తో దర్శకుడికి కూడా పట్టు ఉంటేనే గొప్ప పాట రాయడానికి అవకాశం ఉంటుందన్నారు. తన కథకు ఎలాంటి పాట అయితే బాగుంటుందో ?

డైరెక్టర్ కి కాస్త క్లారిటీ ఉంటే? రాసే రచయికు బాగా వివరించగలరు. అప్పుడే రచయిత కూడా బాగా రాయడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుతం పాటల రచయిత పరిస్థితి కూడా దీనంగా ఉందన్నారు. దిన దిన గండంగా ఉండాల్సి వస్తోంది. రకరకాల విభాగాల్లో ప్రయత్నించి చివరికి పాట రాయాలని కూడా సీన్ లోకి కొంత మంది వస్తున్నారు. పాటలు రాయాలనుకునే వాళ్లు తక్కువ.. అలా అనుకుని పాటల రచయితలు అయ్యేవాళ్లు తక్కువ కాబట్టే తమ లాంటి వారు ఇంకా పరిశ్రమలో కనిపిస్తున్నారన్నారు.